ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

5

బుధవారం 21 ఫిబ్రవరి 2024





ఆళ్లతో.. జగన్ కాళ్ల బేరం

- ఇద్దరు ఎంపీలతో రాయబారం
- ఓటమి భయంతో సీఎం తత్తరపాటు
- నిన్న పనికిరాలేదు.. నేడు ఆయనే దిక్కని పిలుపు
- వైఎస్ షర్మిలతో ఆళ్ల చెలిమి మూణ్ణాళ్ల ముచ్చటే
- రామకృష్ణారెడ్డి రీ ఎంట్రీతో గంజికి చెక్ పెట్టినట్టేనా..

గుంటూరు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఓటమి భయం వెంటాడుతుండటంతో ముఖ్యమంత్రి జగన్ అభ్యర్థుల ఎంపికలో తత్తర పాటుకు గురవుతున్నారు. సిట్టింగ్‌లను తారు మారు చేయటమో లేక తీసివేయటమో చేస్తే గెలుపు సాధ్యమవుతుందనే దింపుడు కల్లం ఆశతో వెనుకడుగులు వేస్తున్నారు. మంగళగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డికి తిరిగి సీటిస్తే గెలిచే అవకాశాల్లేవని తన సర్వేల ద్వారా తెలుసుకున్న జగన్ మంగళగిరికి గంజి చిరంజీవిని ఇన్‌చార్జిగా నియమించడం ద్వారా ఆళ్లకు పొగబెట్టారు. చిరంజీవి నియామకం రోజే ఆళ్ల ఎమ్మెల్యే పదవికి, వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి షర్మిలతో పాటు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఇకపై ఆమె వెంటే ఉంటానని కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే మంగళగిరి నుంచైనా ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు సిద్ధమని ఆళ్ల ప్రకటించారు. దీంతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు పుట్టింది. మంగళగిరి నుంచి ఆళ్ళ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగితే ఆ నియోజకవర్గంలో వైసీపీ ఘోర పరాజయం ఖాయమని భావించారు. ఎలాగైనా టీడీపీ యువనేత లోకేశ్‌ను ఓడించాలని ఆశతో ఉన్న సీఎం జగన్ ఆళ్ల విషయంలో రాజీపడుతూ కాళ్ల బేరానికి దిగారు. ఎలాగైనా ఆళ్లను ఒప్పించి తిరిగి వైసీపీలోకి తీసుకొచ్చేందుకు ఇద్దరు ఎంపీలను రంగంలోకి దించారు. వారిలో ఒకరు స్వయానా ఆళ్ల సోదరుడు అయోధ్య రామిరెడ్డి కాగా రెండో ఎంపీ విజయసాయిరెడ్డి వీరిద్దరు కొద్ది రోజులుగా ఆళ్లను తరచుగా కలుస్తూ తిరిగి వైసీపీలో చేరాల్సిందిగా బతిమిలాడటం జరిగింది. ఆళ్ల కాంగ్రెస్‌లో చేరటం మూలంగా అన్న అయోధ్య రామిరెడ్డికి కూడా రాజకీయంగానే కాకుండా వ్యాపార వ్యవహారాల రీత్యా కూడా ఇబ్బందులు ఎదురవుతాయని భావించారు. దీంతో ఆయన కూడా ఆళ్లపై ఒత్తిడి పెంచారు. ఎంపీ విజయసాయిరెడ్డి కూడా ఇప్పటికే రెండు, మూడు సార్లు ఆళ్లను కలుసుకుని ఫోన్‌లో సీఎం జగన్‌తో మాట్లాడించినట్లు సమాచారం. ఎట్టకేలకు ఆయన్ను ఒప్పించి మంగళవారం సీఎంవోకు తోడ్కొని వెళ్లి జగన్‌తో కలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్లను రప్పించి చిరంజీవి ని ఇన్‌చార్జిగా నియమించటం తప్పేనని జగన్ ఒప్పుకున్నట్లు తెలిసింది. జగన్ సారీ చెప్పడంతో తిరిగి వైసీపీలో చేరేందుకు ఆళ్ల అంగీకరించారని తెలిసింది. వాస్తవానికి ఆళ్లకు బదులుగా నియమించిన చిరంజీవికి గెలుపు అవకాశాలు లేవని అధిష్ఠానం గ్రహించినట్లు సమాచారం. పైగా అందరినీ కలుపుకొని వెళడంలో కూడా చిరంజీవి విఫలమయ్యారని భావించటంతో తిరిగి ఆళ్లను దగ్గరకు తీసుకున్నారు. అయితే తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి రామకృష్ణారెడ్డిని దించుతారో లేదనేది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. కాగా ఆళ్లకే తిరిగి సీటు ఇస్తామని సీఎం హామీ ఇవ్వడం మూలంగానే వైసీపీలో చేరినట్లు ఆయన అనుయాయులు చెబుతున్నారు.





పన్ను వసూలు 35.80 శాతమే..

పన్ను వసూలుపై పర్యవేక్షణ కొరవడింది. లక్ష్యాల మేర పన్ను వసూలు జరగటం లేదు. వినుకొండ, అద్దంకి, దాచేపల్లి, మంగళగిరి, తాడేపల్లి మునిసిపాల్టీలు వసూలులో ముందుండగా చిలకలూరిపేట పురపాలక సంఘం చతికిలపడింది. సాధారణ నిధుల నుంచి చేపట్టే పనులు బిల్లులు చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు పనులను నిలిపి వేస్తున్నారు. ప్రణాళికా విభాగం పర్యవేక్షణ లేకపోవటం వలనే ఈ ఆదాయాన్ని మునిసిపాలిటీలు రాబట్టుకోలేక పోతున్నాయి. మార్చి 31 నాటికిపురాల్లో మునిసిపాలిటీలు ఏ మేరకు పన్ను వసూలు చేస్తాయో చూడాలి.

- 40 రోజులు.. రూ 319 కోట్లు..
- పురాల్లో పన్ను వసూలు సాధ్యమేనా ?
- వసూళ్లపై ఎన్నికల ప్రభావం
- గత ఏడాది కంటే తగ్గిన వసూళ్లు
- బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం
- పన్ను వసూలు లక్ష్యం రూ.496.95 కోట్లు
- వసూలైన పన్ను రూ.177.92 కోట్లు



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఆదాయ వనరులను పెంపొందించుకోవటంలో మునిసిపాలిటీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఆస్తి, నీటిపన్ను బకాయిలు పేరుకుపోయాయి. ప్రకటనలు, తాత్కాలిక ఆక్రమణల పన్నులను భారీగా కోల్పోతున్నాయి. పన్ను వసూలుపై పర్యవేక్షణ కొరవడింది. లక్ష్యాల మేర పన్ను వసూలు జరగటం లేదు. ఆయా విభాగాల సిబ్బంది అలసత్వాన్ని ప్రదర్శిస్తుండటంతో పన్నుల వసూలు నత్తనడకన సాగుతోంది. ఆస్తి, నీటి పన్నులు పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో రూ.496.95 కోట్లు వసూలు చేయాలి. ఇప్పటి వరకు రూ.177.92 కోట్లు వసూలైంది. 35.80 శాతం మాత్రమే ఇప్పటికి పన్నులు వసూలు చేశారు. గత ఏడాది కంటే వసూలు గణనీయంగా తగ్గింది. ఎన్నికల ప్రభావం పన్ను వసూలుపై పడిందని అంచనా వేస్తున్నారు. వినుకొండ, అద్దంకి, దాచేపల్లి, మంగళగిరి, తాడేపల్లి మునిసిపాల్టీలు వసూలులో ముందుండగా చిలకలూరిపేట పురపాలక సంఘం చతికిలపడింది.

నీటిపన్ను వసూలు నామమాత్రం..

గుంటూరు కార్పొరేషన్ సహా మూడు జిల్లాల్లోని అన్ని మునిసిపాలిటీల్లో ఆస్తిపన్ను రూ. 408.42 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటివరకు రూ.160.25 కోట్లు వసూలైనట్లు డీఎంఎ కార్యాలయాల లెక్కలు తెలియజేస్తున్నాయి. వసూలు 29.23 శాతంగా ఉంది. నీటిపన్ను వసూలు నామమాత్రంగా ఉంది. తాగునీటి పన్ను రూ.88.53 కోట్లు వసూలు చేయాలి. ఇప్పటికి రూ.17.67 కోట్లు మాత్రమే పన్ను వసూలు చేయగలిగారు. నీటిపన్ను వసూలు 19.95 శాతంగా ఉంది. ట్రేడ్ లైసెన్స్, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర అద్దెలు, వ్యాపార ప్రకటనలు తదితర ఆదాయం గణనీయంగా తగ్గింది. ఉన్నతాధికారులు ఏరోజుకారోజు పన్ను వసూలుపై సమీక్షిస్తున్నా మునిసిపాలిటీల్లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యాన్ని వీడటం లేదు. దీని వల్లే పన్ను వసూలులో జాప్యం జరుగుతోంది. గుంటూరు కార్పొరేషన్‌లో దాదాపు రూ.15 కోట్లు ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన పన్ను బకాయిలు పేరుకుపోయాయి. సత్తెనపల్లి పురపాలక సంఘంలో ఎఫ్‌సీఐ రూ.3.13 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అన్ని పురపాలక సంఘాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన పన్ను బకాయిలు పేరుకుపోయాయి.

ప్రణాళికా విభాగం పర్యవేక్షణ కరువు..

అభివృద్ధి పనుల నిర్వహణ, కాంట్రాక్ట్ కార్మికుల జీతాల చెల్లింపులు పురపాలక సంఘాల్లో జాప్యం జరుగుతోంది. సకాలంలో పన్ను వసూలు కాకపోవటం వలనే ఈ పరిస్థితి నెలకొంది. సాధారణ నిధుల నుంచి చేపట్టే పనులు బిల్లులు చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు పనులను నిలిపి వేస్తున్నారు. ప్రకటనల పన్ను వసూలు కూడా ఆలస్యమవుతోంది. పట్టణాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రకటనల బోర్డులకు, పన్ను వసూలుకు పొంతన లేదు. ప్రకటన పన్ను భారీగా పక్కదారి పడుతోంది. దీనిలో అధికారపార్టీ నేతలు పన్ను ఎగవేస్తున్నారు. తాత్కా లిక ఆక్రమణలు పన్ను వసూలు చేయడంలో సంబంధితులు పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రకటనలు, తాత్కాలిక ఆక్రమణల పన్నుల ఆదాయాన్ని పెంచుకోవటంలో మునిసిపల్ అధికారులు విఫలమవుతున్నారు. ప్రణాళికా విభాగం పర్యవేక్షణ లేకపోవటం వలనే ఈ ఆదాయాన్ని మునిసిపాలిటీలు రాబట్టుకోలేక పోతున్నాయి. పన్ను వసూలు వేగవంతం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా వారి మొర మునిసిపల్ అధికారులు ఆలకించే పరిస్థితి లేదు. మార్చి 31 నాటికి పురాల్లో ఆస్తి పన్ను రూ.248.17 కోట్లు, తాగునీటి పన్ను రూ.70.86 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. మునిసిపాలిటీలు ఏ మేరకు వసూలు చేస్తాయో చూడాలి.

మునిసిపాలిటీల వారీగా ఆస్తి పన్ను వసూలు ఇలా ..

మునిసిపాలిటీ	లక్ష్యం కోట్లలో	వసూలైన పన్ను కోట్లలో	శాతం
నరసరావుపేట	16.37	7.17	43.80
చిలకలూరిపేట	15.44	4.04	25.80
వినుకొండ	4.71	3.97	84.30
సత్తెనపల్లి	7.07	3.04	43.00
మాచర్ల	5.48	2.45	44.70
పిడుగురాళ్ళ	5.24	2.83	54.00
దాచేపల్లి	1.97	1.31	66.70
గురజాల	1.43	0.66	46.30
గుంటూరు	256.40	82.21	32.10
తెనాలి	24.61	12.32	50.10
మంగళగిరి, తాడేపల్లి	33.93	19.94	58.76
పొన్నూరు	5.61	3.10	55.20
బాపట్ల	8.98	4.21	46.90
రేపల్లె	5.24	2.91	55.60
చీరాల	11.38	6.95	61.10
అద్దంకి	4.16	3.18	76.40

నీరు.. నిర్లక్ష్యం

ఏటీ అగ్రహారం మెయిన్ రోడ్‌లో మురుగునీరు

- కలుషిత జలాలతోనే వ్యాధులు
- డ్రెయిన్లలోని పైపులకు లీకులున్నా పట్టదు
- అపరిశుభ్రంగా రిజర్వాయర్లు.. లీకులతో పాచి
- తాగునీటిపై ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు





మురుగు నీటిలోనే ఉన్న పైపులైన్‌లు


గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 20: తాగునీరు.. ఎంతో పరిశుభ్రంగా ఉండాలి. లక్షల మంది తాగేనీటి సరఫరాపై ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కానీ నగర పాలక సంస్థ నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలను తీస్తోంది. నగరంలో డ్రెయిన్లలోనే తాగునీటి పైపులు, వాటికి లీకులతో నీరు కలుషితం సర్వసాధారణంగా ఉంటోంది. ఇక రోడ్లను తవ్విన సమయాల్లో కూడా పైపులు పగిలి నీరు కలుషితం జరుగుతుంటోంది. లీకులకు తూతూమంత్రంగా మరమ్మతులతో సరిపెట్టి వదిలేస్తున్నారు. కుళాయిల ద్వారా వచ్చే తాగునీరు వాసన వస్తుందని, మురుగుగా ఉంటుందని ఫిర్యాదు చేస్తున్నా కూడా అధికారుల్లో స్పందన అంతగా లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు వారాలుగా నగరంలోని పలుప్రాంతాల్లో వాంతులు, విరేచనాలతో ప్రజలు అల్లాడుతున్నా. ఇప్పటికి నలుగురు మృతి చెందినా కూడా అధికారులు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించకుండా మొండి వాదనలతో సరిపెడుతున్నారు. నగరంలోని డ్రెయిన్లలో తాగునీటి సరఫరా పైపులతో పాటు రిజర్వాయర్ల వద్ద అపరిశుభ్రతను చూస్తే తాగునీటి సరఫరా వ్యవస్థపై అధికారులు ఏపాటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో తెలుసుకోవచ్చు. లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్లను ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ఆయా రిజర్వాయర్ల శుభ్రత లేకుండా పోతుంది. లీకుల ద్వారా నీరు వృథా పోవడమే కాకుండా, పాచి పట్టి అపరిశుభ్రతగా ఉంటున్నాయి. ఇక ఆయా రిజర్వాయర్ల నుంచి ప్రధాన పైప్‌లైన్లు సైతం ఇప్పటికీ మురుగునీటిలోనే ఏర్పాటు చేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారుల బాధ్యతారాహిత్యానికి రిజర్వాయర్లు, తాగునీటి పైపులు నిదర్శనంగా ఉంటున్నాయి. ఏటిఅగ్రహారం, స్తంభాలగరువు, హెచ్ ఎల్ఆర్, శారదాకాలనీ, నెహ్రూనగర్, బీఆర్‌స్టేడియం రిజర్వాయర్లు అపరిశుభ్రతకు నిలయాలుగా ఉన్నాయి. కోర్టు కాంపౌండ్‌లోని రిజర్వాయర్ పెచ్చులూడి, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఏటి అగ్రహారం, శారదకాలనీ, బీఆర్‌స్టేడియం, స్తంభాలగరువు రిజర్వాయర్లు లీకులతో పాచి పట్టి అపరిశుభ్రంగా ఉన్నాయి. రిజర్వాయర్ల పరిశీలనను అధికారులు మరిచిపోయారు. కేవలం ఉన్నతాధికారులు వస్తున్నప్పుడే దర్శనమిస్తున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలకు డయేరియా వ్యాపించినా ఇంజనీరింగ్ అధికారులు పట్టదనట్లుగా వ్యవహరిస్తున్నారు. రిజర్వాయర్లు అధ్వానంగా ఉండటం, ప్రధాన మురుగు కాల్వల్లోనే పైప్‌లైన్లు ఉన్నాయి. వాటి కారణంగానే నగరంలో తరచూ డయేరియా ప్రబలుతుందని తెలిసి కూడా అధికారులు నిర్లక్ష్యం వీడటంలేదు. ఘటనలు వెలుగుచూసినప్పుడల్లా హడావుడి చేయడం లేదంటే సమస్యను తప్పుదోవ పట్టిస్తూ కాలక్షేపం చేస్తున్నారు.

సిబ్బంది ఇష్టారాజ్యం....

రిజర్వాయర్ల పరిధిలో పనిచేసే వాల్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, రిజర్వాయర్ల ఇన్‌చార్జిలు ఏళ్ల తరబడి విధి నిర్వహణతో ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. ఏఈలు, డీఈలను బదిలీ చేయించే సత్తా వీరిదంటే ఆశ్చర్యం కాదు. అక్రమంగా ట్యాప్ కనెక్షన్ ఇచ్చాడని ఓ ఫిట్టర్‌ను ఏఈ మందలించి తొలగించగా కొద్దిరోజులకి అదే ఫిట్టర్ తిరిగి అక్కడికే వచ్చాడు.. అంటే అతడికి ఏ స్థాయిలో పలుకుబడి ఉందో ప్రత్యేకంగా చెప్ప నక్కర్లేదు.



ఏటి అగ్రహారంలో మురుగులోనే ఉన్న ప్రధాన పైప్‌లైన్లు



ఐదేళ్లలో రూ. 2,540 కోట్ల దోపిడీ

- ప్రజా సంపదను దోపిడీ చేసిన జగత్ కిలాడీలు
- ప్రజా చార్జిషీట్ సభలో ధూళిపాళ్ల నరేంద్ర ధ్వజం
- హత్యలు, దౌర్జన్యాలు, కూల్చివేతలపై వీడియో ప్రదర్శన

పొన్నూరుటౌన్, ఫిబ్రవరి 20: పొన్నూరు నియోజకవర్గంలో నాలుగేళ్ల 10 నెలల కాలంలో రూ.2,540 కోట్ల ప్రజా సంపదను దోపిడీ చేశారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆరోపించారు. ప్రజా చార్జిషీట్ పేరుతో స్థానిక ఎన్టీఆరంగా విగ్రహం వద్ద మంగళవారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. జగత్ కిలాడీలుగా పేరొందిన జగన్‌రెడ్డి, ఎమ్మెల్యే కిలారి రోశయ్యలు నియోజకవర్గంలో ప్రజా సంపదను నిలువు దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. ఒక్కచాన్స్‌తో గెలిచి అధికారం ప్రజల కోసం కాదు తమ కోసం అన్నట్లుగా రాష్ట్రంలో జగన్, నియోజక వర్గంలో రోశయ్యలు దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్లుగా రూపాంతరం చెందారన్నారు. ఒక్క మైనింగ్ పేరుతో చేబ్రోలు మండలంలో రూ.2100కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. దోపిడీ సొమ్ము నాయకులకు మిగిలితే ప్రజలకు దుమ్ము ధూళి అనారోగ్యం మిగిలాయని తెలిపారు. వీరనాయకునిపాలెంలో 65 ఎకరాల అసైన్డ్ రైతులను బెదిరించి మట్టి తవ్వకాలు సాగించారని ఆరోపించారు. బినామీ, బోగస్ గ్రూపులతో రూ.100కోట్ల డ్వాక్రా రుణాలను ఎమ్మెల్యే కిలారి ఆయన అనుచరులు దోచుకున్నారని ఆరోపించారు. నకిలీ పత్రాలతో సొసైటీలో రుణాలు పొందారని ఆరోపించారు. అనమర్లపూడిలో 50కోట్ల విలువైన దళితుల భూములు చేజిక్కించుకునేందుకు కిలాడి కుటిల యత్నాలు సాగిస్తున్నారని, వాటిని కొని మోసపోవద్దని సూచించారు. రానున్న టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో ఆ భూములను దున్ని దళితుల చేత సాగు చేయిస్తామని స్పష్టం చేశారు. సాక్షి భావనారాయణ స్వామి ఆలయానికి చెందిన భూములను ఆటోనగర్, షాపింగ్ కాంప్లెక్స్‌ల పేరుతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం తాము ఎన్జీవో కాలనీ ఏర్పాటు చేస్తే ప్లాట్ల రిజిస్ట్రేషన్ పేరుతో ఐదు కోట్లు కమీషన్లు దండుకున్న ఘనుడు కిలాడి అని ఆరోపించారు. అభివృద్ధి పనుల పేరుతో 60 కోట్ల కమీషన్లు అక్రమమార్గంలో పొందారని ఆరోపించారు. రైతుల నుంచి ధాన్యం, మొక్కజొన్న, జొన్న పంటలను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. రైతుల సొమ్ము దిగమింగి కొత్త కార్లు కొన్న నాయకులు పొన్నూరులో ఉన్నారన్నారు. ఈ అక్రమాలపై విచారణ జరపాలని కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదుచేస్తే బుట్టదాఖలు చేశారని ఆరోపించారు. రేషన్ బియ్యం మాఫియా సైతం ఎమ్మెల్యే కిలారి కనుసన్నల్లో జరుగుతోందన్నారు. కమీషన్లలో తేడాలు వచ్చి బర్నాబాసు అనే దళిత యువకుడ్ని హత్యచేశారని ఆరోపించారు. జగనన్నకాలనీ భూసేకరణలో రూ.కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మద్యం మాఫియా, బెల్ట్‌షాపులు, గంజాయి విక్రయాలకు రింగ్‌లీడర్ స్థానిక ఎమ్మెల్యే అని ఆరోపించారు. పెదకాకాని ఆలయంలో ధనాపాటి ఉద్యోగానికి రూ.35 లక్షల ధర నిర్ణయించారన్నారు. జగనాసుర పాలనకు అంతం పలకాలని పిలుపిచ్చారు. పూర్వకాలంలో పిండారీలు ఊళ్లపై పడి ప్రజలను దోచుకుంటే వైసీపీ నాయకులు రాష్ట్రంపై పడి దోచుకుంటున్నారన్ని దుమ్మెత్తిపోశారు. సభలో వైసీపీ పాలనలో నియోజకవర్గంలో జరిగిన దోపిడీ లు, హత్యలు, దౌర్జన్యాలు, కూల్చివేతలను వీడియోల రూపంలో ప్రదర్శించారు.



సభలో ప్రసంగిస్తున్న నరేంద్రకుమార్

పోరాడితేనే పరిష్కారం

- జగన్‌లో ప్రజాస్వామ్య ధోరణిలేదు
- కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు
- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ర్యాలీ, నిరసన

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 20: చిన్నపాటి నిరసనలతో పాలకుల నుంచి స్పందన రాదని, తీవ్ర స్థాయిలో ఉద్యమం చేస్తే తప్ప సమస్యలకు పరిష్కారం దొరకదని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. జిల్లా ఉద్యోగుల ఐక్య కార్యాచరణలో భాగంగా మంగళవారం వేంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ, అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మద్దతు తెలిపి ప్రసంగించారు. గతంలో సమస్యలు వచ్చినప్పుడు ఆయా సంఘ నాయకులు, మేధావులు, ప్రజాప్రతినిధులతో పాలకులు చర్చలు జరిపి వాటిని పరిష్కరించేవారన్నారు. ప్రస్తుతం ఇటువంటి విధానాలు లేవని, ముఖ్యమంత్రి జగన్‌లో ప్రజాస్వామ్య ధోరణి లేదని మండిపడ్డారు. ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 12వ పీఆర్సీ విడుదల చేసే ముందు 11వ పీఆర్సీలో జరిగిన 8% నష్టాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26 వరకు వేచి ఉంటామని, అప్పటికీ పాలకుల్లో స్పందన రాకపోతే గతంలో నిర్వహించిన చలో విజయవాడకు మించినట్లు ఈ నెల 27న కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. నిరసనల్లో ఏపీ జేఏసీ డిప్యూటీ సెక్రటరి జనరల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్, ఏపీ జేఏసీ కన్వీనర్ శెట్టిపల్లి సతీష్‌కుమార్ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆదిలక్ష్మి, బసవలింగారావు, వేలంగిని రాజు, విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు కే నరసింహారెడ్డి, వెటర్నరీ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సేవానాయక్, కే శివజ్యోతి, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న జేఏసీ నాయకులు ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు



వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు, రైతులు

అమరావతి రాజధానిపై జగన్‌కు కక్ష

● 1526వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఫిబ్రవరి 20: రాజధాని అమరావతిని నాశనం చేయటమే సీఎం జగన్‌రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నాడని 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి, జై అమరావతి అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనను మంగళవారం నాటికి 1526వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలు శిబిరాల నుంచి వారు మాట్లాడారు. మూడు ముక్కల ఆట తప్పితే సీఎం జగన్‌రెడ్డికి ఏమీ తెలియద న్నారు. సొంత బాబాయినే చంపేస్తే చర్యలు లేవన్నారు. అటువంటప్పుడు రాష్ట్ర ప్రజలను ఎలా కాపాడతారని ప్రశ్నించారు. నేరచరిత్ర ఉన్నవారు ప్రజలకు సేవ చేయరన్నారు. వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా దాడులకు పాల్పడుతున్నారన్నారు. మీడియాపై దాడి చేయటం క్షమించరాని నేరమన్నారు. రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి చేయటం హేయ మైన చర్య అని పేర్కొన్నారు. సీఎం జగన్‌రెడ్డి మూడు రాజధానుల తెరమీదకు తేవటంతో అందరూ అస్తవ్యస్తం అయ్యారన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి, బిల్డ్ అమరావతి అంటూ నినా దాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

సహజ వనరుల సాధనకు కలిసి రావాలి

● డాక్టర్ కొల్లా రాజమోహన్

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి20: రాష్ట్ర ముగింపు నుంచి సహజ వాయువు తరలిపోతుండగా, న్యాయబద్ధమైన దర కోసం రాష్ట్ర పాలకులు అడగడం లేదని, కేంద్రం కూడా పట్టించుకోవడం లేదని ఈ నేపథ్యంలో సహజ వనరుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని కృష్ణా, గోదావరి బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, పీవీ మల్లికార్జునరావు, అవధానుల హరి అన్నారు. ఈ మేరకు విజయవాడలో టీడీపీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి పట్టాభి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావులకు వినతిపత్రాలను అందజేశారు. అనంతరం కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ 1983లో



టీడీపీ నాయకులు కొమ్మారెడ్డి పట్టాభికి వినతిపత్రం అందజేస్తున్న కొల్లా రాజమోహన్

కృష్ణా-గోదావరి బేసిన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇంతవరకు రాష్ట్ర సంపద రూ.60లక్షల కోట్లు తరలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సహజవనరులు అదే రాష్ట్రానికి చెందుతుందని మోదీ చెప్పి, ప్రధాని అయిన తరువాత సహజవనరులు కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి, కేసీజీ రాష్ట్రాలకు రావాల్సిన వాటాలు కూడా ఇవ్వకుండా చేస్తున్నారన్నారు. సహజ వనరుల లబ్ధిత, రాష్ట్రానికి కూర్పే సంపదపై యువత, విద్యావంతులకు సమావేశాలు నిర్వహించి చైతన్యం చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు.

ఇసుక తవ్వకాలకు అనుమతులేవీ?

● అడ్డుకున్న శ్రావణ్ కుమార్, టీడీపీ శ్రేణులు

తుళ్ళూరు, ఫిబ్రవరి 20: మండలంలోని రాయపూడి రీచ్‌లో ఇసుక అక్రమ తవ్వకాలను తాడికొండ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ మంగళవారం అడ్డుకున్నారు. జేపీకేసీ సంస్థ గత నాలుగు రోజుల నుంచి రాయపూడి రీచ్‌లో ఇసుక తవ్వకాలను చేపట్టింది. ఇప్పటి వరకు రూ.550 టిప్పర్ల వసూలు చేస్తోంది. బోట్ మెన్ సొసైటీకి సీలింగ్ నుండి ఇసుకను తీసే పనులను కలెక్టర్ అప్పజెప్పినట్లు అనుమతి పత్రాలను నిర్వాహకులు చూపారు. అయితే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తీయ టంతో శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఇసుక తీత పను లు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తీయటం నేరమని పేర్కొన్నారు. రాయపూడి రీచ్‌లో ఇసుక తీయటం నిషేధమని గతంలో నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్ పేర్కొందని, ప్రభుత్వానికి జరిమానా కూడా విధించిందన్నారు. అటువంటప్పుడు ఎలా తీస్తారని ప్రశ్నిం చారు. రీచ్‌లో ఉన్న వాహనాలను పొక్లెయిన్‌లను బయటకు పంపించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీని వాసరావు, మండల అధ్యక్షుడు ధనేకుల వెంకట్రావు, బోరు పాలెం రాయపూడి గ్రామాల టీడీపీ అధ్యక్షులు కట్టా నరసింహ రావు, మూల్పూరి శ్రీనివాసరావు, నాయకులు కొమ్మినేని కోటేశ్వ రావు, జమ్ముల అనిల్, దగిత నాయకులు డేవిడ్, చిలకా జనవయ్య, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాయపూడి రీచ్‌లో ఇసుక తవ్వకాలపై సీఐతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్



ఇసుక తీత పనులను అడ్డుకోవటంతో రీచ్ నుంచి బయటకు వస్తున్న లారీలు

కృష్ణమ్మను తోడేస్తున్నారు..!

● తంగెడ కృష్ణానది నుంచి ఇసుక అక్రమ తరలింపు

● గ్రామంలో ఎమ్మెల్యే కాసు పుండగానే అక్రమాలకు శ్రీకారం



తంగెడ సమీపంలోని కృష్ణానది నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

దాచేపల్లి, ఫిబ్రవరి 20: దీపం వుండగానే నాలుగు రాళ్లు వెనకేసుకోమన్న సామెతను కొందరు వైసీపీ నేతలు తూచ తప్పకుండా పాటిస్తున్నారు. మరో నెలలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో జేబులో డబ్బులు ఖర్చుచేశామే తప్ప మాకు పైసా కూడా లాభం లేదనే ఆవేదన మంగళవారం వైసీపీ నేతలు స్థానిక నాయకుల ఎదుట అసంతృప్తి వ్యక్తం చేశారు. దాచేపల్లి మండలం, తంగెడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభించేందుకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామస్థాయిలో వున్న చిన్న చిన్న విభేదాలను సర్దుబాటు చేసే సమయంలో కొందరు నేతలు ఐదేళ్ల గడుస్తున్నా తమకు ఎటువంటి ఆదాయం లేదని, ఇక ఎన్నికల్లో ఎలా పనిచేయాలని ముఖ్యనేతకు చెప్పడంతో సరే జరిగిందేమిటో జరిగింది. అంటూ బోరోసా ఇచ్చినట్లు సమాచారం. ఆ తరువాత కొద్దిసేపటికే కొందరు నేతలు ట్రాక్టర్లతో గ్రామ సమీపంలో వున్న కృష్ణానదిలోకి ప్రవేశించి ఇసుకను అక్రమంగా తరలించారు. కొన్ని ట్రక్కులు బయటకు వెళ్లిన తరువాత సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. అటవీ భూభాగం నుంచి రవాణాను అడ్డుకునేందుకు అటవీశాఖ అధికారులు అక్కడకు చేరుకోవడంతో ఇసుక అక్రమ తరలింపును నేతలు నిలిపివేశారు. దీంతో గ్రామస్తులు అటవీ, మైనింగ్ శాఖల అధికారులకు సమాచారం ఇచ్చి అక్రమ ఇసుక తరలింపును నిలిపివేయడంతో వైసీపీ నేతలు ఏమీ చెయ్యలేని అర్థంకాక ప్రస్తుతానికి ఇసుక తరలింపును నిలిపివేశారు. మొన్న పిల్లుట్ల పెద్దగరువులోను అక్రమ మట్టి తోలకాన్ని గ్రామస్తులు అడ్డుకోవడంతో అక్రమార్కులు వెనుదిరిగారు.

వలంటీర్‌కు వైసీపీ కండువా కప్పేశారు..!

రేపల్లె, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): ఇ న్నిరోజులు సేవమును గులో వైసీపీకి పని చేస్తున్న కొంతమంది వలంటీర్ల ఎన్నిక లు సమీపిస్తున్న తరుణంలో ఆ ముసుగు కూడా తొలగించి పూర్తిస్థాయి వైసీపీ కార్య కర్తలుగా మారిపోవడానికి సిద్ధపడ్డట్లు కన బడుతోంది. రేపల్లె నియోజకవర్గ పరిధిలో ని నిజాంపట్నం మండలానికి చెందిన కొం తమంది నేతలు, కార్యకర్తలు ఎంపీ విజ యసాయిరెడ్డి సమక్షంలో మంగళగిరిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవా రం పార్టీలోకి చేరారు. నిజాంపట్నం మండలం పరిధిలోని జొన్నలపాలెం గ్రామంలో రెండోవార్డు వలంటీర్‌గా విధు లు నిర్వహిస్తున్న తిరుమలబాబుకి కూడా పనిలోపనిగా ఎంపీ విజ యసాయిరెడ్డి, మోపిదేవిలు వైసీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలో కి ఆహ్వానించేశారు. సదరు వ్యక్తి వలంటీర్ విధుల నుంచి తప్పుకు న్నట్లు ప్రకటించిన దాఖలాలు లేవు. దీంతో ఇక మీదట వైసీపీ వలం టీర్గా పూర్తిస్థాయిలో సేవలందించడానికి సిద్ధమయ్యారన్న మాట.



వలంటీర్ గుర్రం తిరుమలరావుకు (వృత్తంలోని వ్యక్తి) వైసీపీ కండువా కప్పుతున్న ఎంపీలు విజయసాయి, మోపిదేవి

వలంటీర్లే తన సైన్యమంటూ...

ఐదేళ్ల వలంటీర్లకు వ్యవస్థాపక కార్యక్రమంలో వలంటీర్లే తన సైన్యమంటూ సీఎం జగన్ బహిరంగా గానే ప్రకటించారు. మరోవైపు వలంటీర్లు ఓటర్లను ప్రభావితం చేస్తు న్నారంటూ వారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచడంతోపాటు ఎన్నికల స మయం ముగిసేవరకు ప్రభుత్వ పథకాలలో వారి పాత్రను పరిమితం చేయాలనే డి మాండ్‌ను టీడీపీ చేస్తోంది. ఈ నేపథ్యం లో వలంటీర్‌కు ఏకంగా వైసీపీ కండువా కప్పి పార్టీలోకి తీసుకోవడంతో తెలుగు దేశం మండిపడుతోంది.

ఇక మిగిలింది ఎన్నికల సేవేనా...

ప్రభుత్వ పథకాలు అందించే విష యంలో ప్రజలకు సేవచేయడానికే వ లంటీర్లు ఉన్నారని పలు సందర్భాల్లో ప్రభుత్వం చెప్పింది. కానీ ప్ర స్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే వారితో పూర్తి స్థాయి లో ఎన్నికల సేవ చేయించుకోవడానికి వైసీపీ సిద్ధపడినట్లే కనబడు తోంది. ఈ క్రమంలో అవసరమైతే ప్రత్యక్షంగా వైసీపీ జెండా పట్టుకు ని మరీ వారిచేతనే వలంటీర్ల సైన్యాన్ని సన్నద్ధం చేస్తున్నారనే విమ ర్శను టీడీపీ నేతలు చేస్తున్నారు. వలంటీర్ల కదలికలపై నిఘా పెట్ట డంతో పాటు ఆ ముసుగులో పార్టీ సేవచేస్తున్న కొంతమందిని విధు ల నుంచి తొలగించేలా ఈసీ ఆదేశాలివ్వాలనే డిమాండ్‌ను తెలుగుదేశం చేస్తోంది.



మాట్లాడుతున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు


జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం ఒట్టిపోయింది

● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

చుండూరు, ఫిబ్రవరి 20: జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం ఒట్టిపోయింది, ఎప్పు డో ఒకసారి బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి ఛాయలు రాష్ట్రంలో కనిపించడం లేదని మాజీమంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మోదుకూరులో జనసేన పార్టీ కార్యాలయాన్ని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆనంద బు మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ మోసపూరిత మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రాన్ని నిలువునా దోపిడీ చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుని జగన్‌కు పోలనకు ముగింపు పలకాలని ఆనందబాబు కోరారు.గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాల నలో ప్రజలకు కష్టాలు, కన్నీరే మిగిల్చాడు. రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలకు మంచి రోజులు వస్తాయని పేర్కొన్నారు. జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆనందబాబు గెలుపు కోసం ప్రతి కార్యకర్త తమ వంతు కృషి చే యాలని తెలిపారు. కాపు నాయకుడు ఉగ్గిరాల సీతారామయ్య, పోకల శ్రీనివాసరా వు, జనసేన పార్టీ మండలాధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి, జొన్నకూటి సాంబశి వరావు, టీడీపీ బాపట్ల పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, ఆళ్ల సుబ్బారెడ్డి, బాలకోటిరెడ్డి, గూడేటి ఎల్లారెడ్డి, కుర్రి వెంకటరెడ్డి, దేవిరెడ్డి నాగేశ్వరరా వు, కొల్లి శ్రీనివాసరెడ్డి, కేలం శ్రీనివాసరావు, శరత్‌చంద్ర, పోకల గోపి, విష్ణుమొలకల శ్రీనివాసరావు, ఆళ్ల హరి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వీడిన వారితో జగన్ బతిమిలాట

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 20: పార్టీ వదిలిపోయిన వారిని బతిమాలి వెనక్కితెచ్చుకొనే దయనీయ స్థితికి వైసీపీ ముఖ్యమంత్రి జగన్ దిగజారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. రెండురోజుల క్రితం వైసీపీకి గుడ్‌బై చెప్పిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్లను బతిమాలి తిరిగి తెచ్చుకోవటమే అందుకు నిదర్శనం అన్నారు. ఎన్ని తిప్పలుపడినా మంగళగిరిలో లోకేశ్ విజయాన్ని, రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభంజనాన్ని అడ్డుకోవటం జగన్ తరం కాదన్నారు. అదే సమయంలో జగన్‌తో చేతులు కలిపి అమరావతి విధ్వంసంలో పాలుగా పని చేసిన కరకట్ట కమల్‌హాసన్ వేషాలను కూడా ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వ అవినీతిని బయటపెడుతానని, కోర్టుల్లో కేసులు వేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు మళ్లీ లోకేశ్‌ను ఓడిస్తా, వైసీపీని గెలిపిస్తా అంటుంటే చూస్తున్న జనం నవ్వుకుంటున్నారని ప్రత్తిపాటి చురకలు వేశారు. టీడీపీ, జనసేన పొత్తులో ఇప్పటికే చిచ్చు పెట్టడానికి వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు.

మాకు రక్షణ కల్పించండి

● మా భర్తలపై హత్యాయత్నం కేసులు ఎత్తివేయాలి

● మంచికల్లు గ్రామ టీడీపీ మహిళల వేడుకోలు



మాట్లాడుతున్న మంచికల్లు గ్రామ టీడీపీ మహిళా నేతలు

రెంటచింత ల, ఫిబ్రవరి 20: తమ భర్త లపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని మంచికల్లు గ్రామం టీడీపీకి చెందిన మహిళలు వాపోయారు. రాత్రి సమయంలో ఫోన్ చేసి దూషిస్తున్నారని, పోలానికి వెళ్లకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని మద్దిగుప్తు పిచ్చిరెడ్డి భార్య రాజే శ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం రెంటచిం తల పోలీసు స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే చాలా సార్లు కేసులు నమోదు చేయడంతో జొగ్గిరిలి ఎక్కడో తల దాచుకుంటున్నారని, ఆర్థికంగా నష్టపోయామని అయినా అధికార పార్టీ వారికి కడుపు మంట చల్లారలేదన్నారు. ఈనెల 18న బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ పోస్టర్లను గృహాలకు అంటిస్తున్న సమయంలో రజక వర్గానికి చెందిన మమ్మల్ని ఎవరు వాసులు పై దాడి చేసి దాడికి పాల్పడ్డాడన్నారు. ఆ తరు వాత మమ్మల్ని ఏకవచనంతో తిట్టడంతో జరిగిన గొడవలో ఈశ్వర రెడ్డికి స్వల్ప గాయలైతే టీడీపీకి చెందిన 9 మందిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారని ఇదేం న్యాయమంటూ ప్రశ్నించారు. పోలీసులు అధికారపార్టీకి కొమ్ముకాసి మాపై అక్రమ కేసులు బనాయిస్తే ఆత్మహత్య శరణ్యమని వాపోయారు. విలేకరుల సమా వేశంలో గోగుల నాగలక్ష్మి, వల్లెపు సునీత, గోగుల వెంకమ్మ, కృష్ణవే ణి, కవిత తదితరులున్నారు.

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై వైసీపీ ఫేక్‌బ్యాచ్ దుష్ప్రచారం

● సీఎం అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూపు అంటూ బ్రేకింగ్‌లు

● తానెవరి అపాయింట్‌మెంట్ అడగలేదని తీవ్రంగా ఖండించిన ఎంపీ

గుంటూరు, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): సామాజిక మాధ్యమాల్లో ఫేక్ పోస్టింగ్‌లు పెడుతూ వైసీపీ మైండ్‌గేమ్‌కు తెర లేపింది. సీఎం జగన్, ఆ పార్టీ అధిష్ఠానం వైఖరి నచ్చక ఎవరైతే రాజీనామా చేసి వెళ్లిపోయారో వారిని ఏదో ఒక విధంగా తిరిగి పార్టీలోకి రప్పించేందుకు అడ్డదారులు తొక్కుతోంది. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తిరిగి వైసీపీలో చేరిపోవడంతో మిగతా వారిపై ఫేక్ పోస్టింగ్‌లతో బాణాలు సంధిస్తోంది. తాజాగా మంగళవారం నరసారావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు లక్ష్యంగా ఒక సామాజిక మాధ్యమంలో బ్రేకింగ్ పెట్టింది. ఐదేళ్లలో ఎంపీ, వైసీపీకి రాజీనామా చేసిన శ్రీకృష్ణదేవరాయలు తిరిగి వైసీపీలో బంధం ఏర్పరుచుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకే సీఎం జగన్ కింద గుంటూరు పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి పనిచేసేందుకు నిర్ణయించుకున్నారని పోస్టింగ్ పెట్టారు. దానికి సీఎం అపాయింట్‌మెంట్ కోసం నిరీక్షణ అంటూ హ్యాష్‌ట్యాగ్ చేశారు. ఆలానే శ్రీకృష్ణదేవరాయలు తండ్రి లావు రత్తయ్యతో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి టచ్‌లో ఉన్నారు. గుంటూరు పార్లమెంట్ సీటు పైన చర్చ జరుగుతుందని పోస్టింగ్ పెట్టారు. ఈ పోస్టింగ్‌ను చూసి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఒకింత విస్మయానికి గురయ్యారు. ఆయన ఎక్స్ వేదికగా వైసీపీ ఫేక్ పోస్టింగ్‌లకు గట్టి సమాధానం ఇచ్చారు. తాను ఎవరి అపాయింట్‌మెంట్ కోసం అడగడం, విజ్ఞప్తి, ఎదురుచూడడం లేదని స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్‌న్యూస్ వలలో పడొద్దని తన అభిమానులకు విజ్ఞప్తి చేశారు.

మార్చి 9న దివ్యాంగుల గర్జన

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 20: పెన్షన్ హక్కుల సాధనకై మార్చి 9న 'చలో అమరావతి వికలాంగుల గర్జన' నిర్వ హిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప క అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చెప్పారు. మంగళవారం జేకేసీ కళాశాల రోడ్డులోని ఓ కళ్యాణ మం డపంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై రూపొందించిన 32 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. వికలాంగుల పట్ల జగన్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణలో పెన్షన్ పెంచితే చావు మన రాష్ట్రంలో పెన్షన్ పెంచడం లేదని విమర్శించారు. వివాహ ప్రోత్సాహకంలో భర్త తరాని ఉత్తర్వు ఉండాలనే నిబంధన ఎత్తివేయాలన్నారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలో వికలాంగులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశా రు. వికలాంగుల రిజర్వేషన్ల పెంపుపై కమిటీ వేయాలని కోరారు.



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ, పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు చిన్న సుబ్బయ్య యాదవ్, అంది రాంబాబు, రమేష్, గుంటేటి సుజాత, మల్లేశ్వరి, గాలి మట్టి కిరణ్, పాపిరెడ్డి, శైలజ, మాధవి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అంపైర్లు, స్కోరర్ల ఎంపికలు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి20: ఉమ్మడి జిల్లాలో నిర్వహించే క్రికెట్ టోర్న మెంట్‌ల కొరకు అంపైర్లు, స్కోరర్లకు ఈ నెల చివరివారంలో ఎంపికలు నిర్వహిస్తు న్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎస్‌పీవీ రమణ మూర్తి, డి.రమేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పద వ తరగతి ఉత్తీర్ణులై, 18-35 మధ్య వయస్సు కలిగిన పురుషులు, మహిళలు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో నిర్వహించే అర్హత పరీక్షకు పంపుతామని పేర్కొన్నారు. ఆసక్తి గలిగిన అభ్యర్థులు సంఘ కార్యాలయంలో ఈనెల 25వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు 97042 53968 లో సంప్రదించాలని సూచించారు.

వైసీపీ పాలనలో పత్రికాస్వేచ్ఛ లేదు

గుంటూరు, ఫిబ్రవరి 20: వైసీపీ పాలనలో పత్రికా స్వేచ్ఛ లేకుండా పత్రిక కార్యాలయాలపై దాడులు జరుగుతుండడం దుర్మార్గమైన చర్య అని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం ఎస్ రాజు అన్నారు. మంగళవారం అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై దాడిచేయడం వైసీపీ అరాచకానికి నిదర్శనం అన్నారు. ఆ ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే కర్నూలులో ఈనాడు కార్యాలయంపై పాణ్యం ఎమ్మెల్యే అనుచరులు దాడిచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ ఘటనలు ప్రజాస్వా మ్యాన్ని అవహేస్యం చేసేలా ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం వక్రీకరిస్తున్నందు భంగం కలిగిన వాళ్లకు రక్షణలేకుండా చేస్తోందన్నారు. ప్రభుత్వ తప్పులను ప్రజలకు చూపిస్తే నిజాయితీగా పనిచేసే పత్రికలపై వైకాపా రౌడీలు ఇలా దౌర్జన్యాలు చేయ టం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమేనన్నారు. కర్నూల్లో ఈనాడు కార్యాలయంపై వైకాపా గుండాలు దాడిచేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించడం దారుణం అ న్నారు. ప్రభుత్వ వైఫల్యాలని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా? సైకో జగన్ పతనం రంగా నికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితులను ఆదుకోవాలని, ఈ రెండు ఘటనల్లో పాల్గొన్నవారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక ఎజెండా పెట్టుకుని పత్రికలను అణిచివేయాలని చూస్తున్నా రన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ జగన్‌కి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థి తులు నెలకొన్నాయన్నారు. తక్షణం కేంద్రం జోక్యం చేసుకుని రాష్ట్రపతి పాలన విధించాలని, అలాగే రానున్న ఎన్నికలను కేంద్ర బలగాల నేతృత్వంలో నిర్వహించాలన్నారు.

నిషేధిత సిగిరెట్లు స్వాధీనం

చేబ్రోలు, ఫిబ్రవరి20: చేబ్రోలులో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అనుమతిలేని సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎస్పీ కె.ఈశ్వర రావు పర్యవేక్షణలో రెవెన్యూ, పోలీసు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెం ట్ అధికారులు సోదాలు నిర్వహించారు. వెంకటేశ్వరరావు కి రాణా షాపులో హానికరమైన 1290 ప్యాకెట్లలో రూ.1,14,500 లక్షల విలువైన సిగరెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమో దు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, అధికారులు పాల్గొన్నారు.

నేడు జర్నలిస్టుల నిరసన ర్యాలీ, మానవహారం

గుంటూరు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి అనంతపురం ఫొటో జర్నలిస్టు కృష్ణపై వైసీపీ మూకలు చేసిన దాడికి నిరసనగా బుధవారం గుంటూరులో జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఉదయం 10 గంటల కు నగరపాలకసంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహిస్తారు. అనంతరం ర్యాలీగా జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం సమర్పిస్తారని ఏపీయూడబ్ల్యూజే జిల్లా నేత మీరా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,50,758 టిక్కీలు మిర్చిసరుకు రాగా అందులో 1,41,015 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డులో 1,05,655 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఇలా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	9600	18000
334	9000	20200	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు. 5	13500	18000	తేజ	8000	21000
273	13000	17000	బ్యాడిగ	10500	20000
341	10000	21000	దేవనూర్‌డీలక్స్	11000	21000
4884	14500	18000	తాలుకాయలు	5000	12000

పురుగు మందు షాపులో విజిలెన్స్ తనిఖీలు

● రూ.1.47 లక్షల విలువైన పురుగు మందులు స్వాధీనం

అచ్చంపేట, ఫిబ్రవరి 20: మండల కేంద్రమైన అచ్చంపేటలోని శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ నందు అక్రమంగా నిల్వ ఉంచిన పురుగు మందులను విజిలెన్స్ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో పురుగు మందు షాపులో తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి అనుమతులు కాని, బిల్లులు కాని లేకుండా నిల్వ ఉంచిన 51 లీటర్ల పురుగు మందును, 15 లీటర్ల పెస్టిసైడ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ రూ.1,47,111 ఉంటుందన్నారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అగ్రికల్చర్ అధికారి కెరమణ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ రామచంద్రయ్య, వ్యవసాయ అధికారి పరమేశ్వరరావు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ఫ్యాక్టరీ ట్రేలో సరఫరా చేసే ధరా గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	150, 159,170
చికెన్ విత్ స్కిన్	290.00
చికెన్ స్కిన్ లెస్	300.00



అభివృద్ధిపై మంత్రి అంబటి చర్చకు సిద్ధమా?

● కనపర్తి శ్రీనివాసరావు



గుంటూరు, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిపై మంత్రి అంబటి రాంబాబు చర్చకు సిద్ధమా అంటూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు సవాలు విసిరారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గోబెల్స్ సంఘానికి జాతీయ అధ్యక్షుడు సీఎం జగన్ రెడ్డయితే, రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి అంబటి రాంబాబు అని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులను జగన్ మడతబెట్టి పక్క జిల్లాకు తరిమేసినా అంబటికి బుద్ధి రాలేదని అన్నారు. రెండోసారి ఎమ్మెల్యే కావటానికి 30 సంవత్సరాలు పట్టిన ఏకైక అసమర్థ రాజకీయ నాయకుడు అంబటి మాత్రమే అని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకి సవాల్ విసిరే స్థాయి, అర్హత అవినీతి అనకొండ అంబటికి లేదని అన్నారు. ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే మద్యనిషేధం, జాబ్ క్యాలెండర్, సీపీఎస్ రద్దు, పోలవరం అభివృద్ధి, ప్రత్యేకహోదా, పరిశ్రమల స్థాపన, పెట్టుబడులు, తదితర హామీలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. అధికారం కోల్పోవటం తథ్యమని తెలుసుకున్న జగన్, సజ్జల తమ సామాజిక వర్గం వారికి హితబోధ చేసి బలహీన వర్గాల వారిని బలిపీఠం ఎక్కిస్తున్నారని విమర్శించారు. బీసీలపై నిజంగా అంత ప్రేముంటే గెలుపు అవకాశాలున్న రాయలసీమలో వారికి అవకాశాలు ఎందుకు కల్పించటంలేదో సమాధానం చెప్పాలన్నారు. 56 కార్పొరేషన్లు పెట్టామని రంకెలేస్తున్న అంబటి, కీలకమైన టీటీడీ, ఏపీఐఐసీ, ఏపీఎస్ ఆర్టీసీ, టూరిజం, సివిల్ సప్లై, పోలీస్ హౌసింగ్, మెడికల్ అండ్ హెల్త్, శాప్, పోర్టు డెవలప్మెంట్, ఫారెస్టు, విమెన్ ఫైనాన్స్ తదితర కార్పొరేషన్లలో ఒక్కటైనా ఎస్సీ, బీసీలకు కేటాయించకుండా జగన్ తన సామాజిక వర్గానికి గంపగుత్తగా ఎందుకు కట్టబెట్టారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆంబోతు రాంబాబు నోరు అదుపులో పెట్టుకోవాలని కనపర్తి హెచ్చరించారు.

జాలయ్య మార్కెట్ వ్యాపారులకు అండగా ఉంటా


● టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్



నేను- నా నియోజకవర్గం కార్యక్రమంలో వ్యాపారులను కలిసిన నసీర్

గుంటూరు, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): జాలయ్య మార్కెట్ వ్యాపారులకు తాను ఎల్లపుడూ అండగా ఉంటానని టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ భరోసా ఇచ్చారు. 'నేను- నా నియోజకవర్గం' కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని జాలయ్య మార్కెట్లో వ్యాపారులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి 'భవిష్యత్తుకు గ్యారంటీ' కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవబోతోందని రాష్ట్రంతో పాటు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం జెండా ఎగరబోతుందని అన్నారు. జాలయ్య మార్కెట్లో ఉన్న వ్యాపారులు అందరూ రాష్ట్ర భవిష్యత్తు, రాజధాని అమరావతిని దృష్టిలో పెట్టుకొని ఒక తాటి మీదకు వచ్చి తెలుగుదేశం పార్టీ విజయంలో కీలక పాత్ర వహించాలని కోరారు. అమరావతి నిర్మాణం పూర్తయి ఉంటే వ్యాపారాలన్నీ బాగుండేవని ఈ సైకో ప్రభుత్వం జాలయ్య మార్కెట్‌ని కూల్చివేయాలని చూస్తే తెలుగుదేశం పార్టీ తరఫున మీకు అండగా చివరి వరకు నిలబడి మార్కెట్‌ని కూల్చకుండా ఆపగలిగామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్ పోతురాజు సమత, పూర్ణసింగ్, కిరణ్, వలి, హఫీజ్, బలరాం, సూరే శ్రీనివాసరావు, బ్రహ్మసాని శ్రీనివాస్, విజయ్, నాగరాజు, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా ప్రతినిధులకు స్థానం



రామచంద్రయ్య, ప్రసాదరావు, జోజప్ప

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 20: ఎస్టీయూ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఈనెల 18న 77వ రాష్ట్ర వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఎన్నికల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎస్ రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వి.ప్రసాదరావు, కె.జోజప్పలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, ప్రధాన కార్యదర్శి డి.కె.సుబ్బారెడ్డి నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగుతున్న మినరల్ వాటర్ ప్లాంట్ల తనిఖీలు

● 25 ప్లాంట్లకు నోటీసులు : కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 20: నిర్దేశిత నిబంధనలు పాటించని మినరల్ వాటర్‌ప్లాంట్లపై ప్రజారోగ్య రక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. నగర కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం ప్రజారోగ్య అధికారులు నగరంలోని శారదాకాలని, శ్రీనగర్, బొంగరాలబీడు, ఐపీడీ కాలని, సంగడిగుంట, నల్లచెరువు మెయిన్‌రోడ్‌లోని 25 మినరల్ వాటర్ ప్లాంట్‌లకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించకుండా, ప్రజారోగ్యానికి భంగం కల్గించేలా మినరల్ వాటర్‌ప్లాంట్‌లు నిర్వహిస్తున్నారని రీజనల్ ల్యాబ్ నివేదిక ఇచ్చిందని, ఇప్పటికే సోమవారం 6 ప్లాంట్‌లను సీజ్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో సీఎంవోహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్‌వో మధుసూదన్, ఎస్ఎస్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అంగడి వెంకటేశ్వర్లు, భవానిబాబు, ఐజాక్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటినందించేందుకు ప్రణాళికాబద్ధమైన చర్యలు

● నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 20: గుంటూరు నగర ప్రజలకు మెరుగైన తాగునీటిని అందించేందుకు ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం నగరానికి తాగునీటి సరఫరా జరిగే ప్రధాన కేంద్రమైన తక్కెళ్ళపాడులోని నగర పాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్సుని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత హెడ్ వాటర్ వర్క్సులోని క్లియర్ వాటర్ సంప్, ఫిల్టర్ బెడ్స్, ఏరియేటర్స్, ఆలం ట్యాంక్, క్లోరిన్ మిక్సింగ్ ప్లాంట్లను పరిశీలించిన మేయర్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ నగరంలోని బీఆర్‌స్టేడియం, ఐపీడీకాలనీ, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, తారక రామనగర్, ఆటోనగర్, ఏటుకూరు రిజర్వాయర్లను బుధవారం సాయంత్రానికి క్లీనింగ్ ప్రక్రియ పూర్తి చేయుటకు రిజర్వాయర్ల వారీగా ఏఈలకి బాధ్యతలు కేటాయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. హెడ్‌వాటర్ వర్క్సులో కృష్ణానది నుంచి వస్తున్న నీటిని నిర్దేశిత విధానంలో శుభ్రం చేసే ప్రక్రియను ఈఈ నేరుగా ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్లవారీగా పైప్‌లైన్లపై లీకులు వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అత్యవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ సుందరామిరెడ్డి, ఈఈలు శ్రీనివాస్, కొండారెడ్డి, డీఈఈ హనీఫ్, ఏఈ బాబర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు రెండు రోజుల్లో పూర్తి కావాలి

● కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



కల్యాణమస్తు, షాదీతోఫా చెక్కు విడుదల చేస్తున్న కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్

గుంటూరు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పేదలందరికీ ఇళ్ల పథకం స్థలాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేసేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి ఆయన పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్, ఓటరు ధరఖాస్తుల పరిష్కారంపై ఈఆర్వోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సచివాలయ ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని, వెంటనే వేగవంతంగా జరిగేలా సచివాలయాల నోడల్ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. తెనాలి, పొన్నూరు మున్సిపాల్టీలలోను వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న స్థలాల హద్దుల మ్యాపింగ్‌ను సర్వే, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే పూర్తి చేయాలన్నారు. తప్పుల సవరణకు సంబంధించి వివరాలను నిర్దేశించిన మాడ్యూల్ అప్లోడ్ చేసి వెంటనే సరి చేసి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీని సీఎం ఈ నెల 23వ తేదిన ప్రారంభిస్తున్నందున గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నాటికి, పట్టణ ప్రాంతాల్లో గురువారం నాటికి రిజిస్ట్రేషన్లు ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో అలసత్వం వహించే సచివాలయ ఉద్యోగులు, పర్యవేక్షణ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఓటరుకు సంబంధించి అందించిన అన్ని ధరఖాస్తులను సక్రమంగా వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించేలా ఈఆర్వోలు నిరంతం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

303 జంటలకు కల్యాణమస్తు, షాదీ తోఫా విడుదల

చదువు మీద ఆసక్తిని పెంపొందించటం, బాల్య వివాహాలు నిర్మూలించటం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా పథకం ద్వారా పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సాయం అందిస్తున్నదని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ ఐదో విడత వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా నిధులను వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. అక్టోబరు - డిసెంబరు 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా కింద ఆర్థిక సాయాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో 303 మంది జంటలకు మంజూరు చేసిన రూ.2,75,40,000 మెగా నమూన చెక్కును లబ్ధిదారులకు అందించారు.

తైక్వాండో పోటీల్లో గుంటూరు విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనపరిచిన విద్యార్థులతో సినీ నటుడు సుమన్

గుంటూరు, ఫిబ్రవరి 20: హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో గుంటూరుకు చెందిన కాశీనాద్ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 15 బంగారు, 3వెండి పతకాలు సాధించి జాతీయస్థాయిలో గుంటూరు పేరు ఇనుమడింప చేశారు. ఈ నెల 18న హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడలో గల కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం నందు రుద్రమదేవి షోటోకాన్ కరాటే డో సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన 4వ నేషనల్ టైక్వాన్ డో చాంపియన్ షిప్ పోటీలకు దేశం నలుమూలల నుంచి దాదాపు 400మంది టైక్వాన్ అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు గుంటూరుకు చెందిన కాశీనాద్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుంచి పాల్గొన్న టైక్వాన్ అభ్యర్థులు వివిధ వెయిట్ క్యాటగిరిలలో 15 గోల్డ్ మెడల్స్, 3సిల్వర్ మెడల్స్ సాధించారు. వివిధ వయసు క్యాటగిరిలలో పాల్గొని సత్తా చాటారు. ఈ పోటీల్లో బి.కాశీనాథ్ రెడ్డి, బి.సాయి సుబ్రహ్మణ్యం, డి.విజయ్, బి.హర్ష వర్ధిని, బి.రమ్యశ్రీ, వి.సాహితి, పి.ఉద్వేత, ఎన్ రేవంత్, ఎన్ వసంత్, ఎ.శ్రీనివాస్, ఎం గౌతమ్ కృష్ణ, ఎం భీష్మ తదితరులు ప్రతిభ కనపరిచారు. ఈ పోటీలలో గెలుపొందిన అభ్యర్థులను రుద్రమదేవి షోటోకాన్ కరాటే డో సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ జాతీయ స్థాయి అధ్యక్షుడు, ప్రముఖ సినీ నటులు సుమన్ మెడల్స్ సర్టిఫికెట్స్ అందించి సత్కరించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, ఫిబ్రవరి 20: నెహ్రూనగర్ సబ్‌స్టేషన్‌పరిధిలో విద్యుత్ లైన్‌ల ఏర్పాటులో భాగంగా బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వెంకటాద్రిపేట ఫీడర్, నెహ్రూనగర్ పరిధిలోని వెంకటాద్రిపేట, న్యూ రైల్వే స్టేషన్ రోడ్డు, నెహ్రూనగర్ 8,9, 10, 11 లైన్లు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ పీహెచ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

ఎలక్ట్రీషియన్, ఎంఎస్ ఆఫీస్ కోర్సులకు శిక్షణ

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 20: స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, ఎంఎస్ ఆఫీస్ కోర్సులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ బి.శివ సత్యసాయి వరప్రసాద్ మంగళారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పది ఆపై అర్హతులు ఉన్న విద్యార్థులు కోర్సుల్లో చేరవచ్చునని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆర్‌పీ మణిదీప్(8074607278), షేక్ మస్తాన్‌వలి (9704668909)లో సంప్రదించాలని సూచించారు.

ఆర్టీసీ కార్గోలో 27న బహిరంగవేలం

గుంటూరు, ఫిబ్రవరి 20: ఎన్‌టీఆర్ ఆర్టీసీ బస్టాండ్‌లోని కార్గో పార్శిల్ కార్యాలయంలో గుర్తించని, వదిలేసిన వస్తువులకు ఈనెల 27న సాయంత్రం 4 గంటలకు బహిరంగవేలం నిర్వహించనున్నట్లు డీపీటీవో ఎం రవికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక వ్యాపారులు బహిరంగ వేలంనకు హాజరుకావాలని కోరారు.

ఇది బలహీనవర్గాల ప్రభుత్వం

● మంత్రి విడదల రజిని

గుంటూరు, ఫిబ్రవరి 20: రాష్ట్రంలో కొనసాగుతున్నది సమాజంలో బడుగు, బలహీనవర్గాలకు చెందిన ప్రభుత్వమని వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. రింగ్‌రోడ్డు చంద్రమౌళినగర్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మంత్రి రజిని వైసీపీ ఎస్సీ సెల్ విభాగం నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ పశ్చిమ పరిశీలకుడు, డీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, జిల్లా గ్రంథాలయపరిషత్ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అరుంధతినగర్‌లో చోరీ

గుంటూరు (కార్పొరేషన్), ఫిబ్రవరి 20: పాతగుంటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అరుంధతినగర్‌లో సోమవారం రాత్రి చోరీ జరిగినట్టు పోలీసులు తెలిపారు. బాలకృష్ణారెడ్డి అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఇంట్లో నిద్రి స్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి మూడు సవర్ల బంగారం, మూడు సెల్‌ఫోన్లు, ఇంటి ముందు ఉన్న బైక్‌ను దొంగి లించినట్టు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియన్ స్ప్రింగ్స్‌లో సైన్స్ ఎక్స్‌పో



సైన్స్ ప్రాజెక్టులు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తదితరులు

గుంటూరు(విద్య),ఫిబ్రవరి 20: స్థానిక విద్యానగర్‌లో ఉన్న ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్లో మంగళవారం సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు. ఎక్స్‌పోను ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని సృజనాత్మకతతో చిన్నవయస్సులోనే అద్భుతమైన ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన విద్యార్థులను, అధ్యాపకులను కొనియాడారు. జాతీయ రహదారుల క్లీనింగ్ రోబోట్స్, డ్రోన్ పర్కింగ్ మోడల్, లేజర్ లైట్ సెక్యూరిటీ అలెర్ట్, వాక్యూమ్ క్లీనర్, వాటర్ ప్యూరి ఫికేషన్, ఎర్త్ క్వేక్ అలార్మ్, క్రాప్ ప్రొటెక్షన్ అలార్మ్, హైడ్రోఫోనిక్ వ్యవసాయం, ఎయిర్ పొల్యూషన్, వాకింగ్ వాటర్, ఫోటో సింథసిస్ మొదలైనవి విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు తెలిపారు. ప్రిన్సిపాల్ నవీన్ చౌదరి, అకడమిక్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య పరిపాలనాధికారి బోస్ ఎంపిక చేశారు.

భక్తిశ్రద్ధలతో భీష్మఏకాదశి

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 20: స్థానిక బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో భీష్మఏకాదశి భక్తి శ్రద్ధలతో జరిగింది.

ప్రజల్ని మభ్యపెడుతున్న ప్రధాన రాజకీయ పక్షాలు

● ఏపీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అల్తాఫ్



కరపత్రాలను పంపిణీ చేస్తున్న అల్తాఫ్

గుంటూరు, ఫిబ్రవరి 20: వచ్చే ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు అధికార వైసీపీ ఇతర రాజకీయ పక్షాలు ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అల్తాఫ్ విమర్శించారు. రానున్న ఎన్నికల సందర్భంగా పొన్నూరు రోడ్డు 11వ డివిజన్ ఆనందపేటలో ఆయన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మంగళవారం ఆనందపేటతో పాటు పొత్తూరివారి తోటలో ఇంటింటికి పర్యటిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిష్కలంక ప్రజాపాలన అందించటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రధాన రాజకీయ పార్టీల మోసాల్లో ప్రజలు పడవద్దని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజాపక్షాన ప్రశ్నించే ఏపీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ఏపీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

దక్షిణ భారతంలోనే అద్భుత కట్టడంగా 'ఎంసీహెచ్' నిర్మాణం

● జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్



ఎంసీహెచ్ బ్లాక్ దగ్గర జింకాన బోర్డు సభ్యులు

గుంటూరు (మెడికల్), ఫిబ్రవరి 20: గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టిన కానూరి రామచంద్రరావు జింకానా మాతా శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణ పనులను మంగళవారం జింకానా బోర్డు ఆఫ్ ట్రస్టీ సభ్యులు పరిశీలించారు. బోర్డ్ చైర్‌పర్సన్ డాక్టర్ గంగాలక్ష్మి, బోర్డు సభ్యులు డాక్టర్ పొదిల ప్రసాద్, కార్యనిర్వాహక సభ్యులు నాగభైరవ లాల్ బహదూర్ శ్రీనివాస్, నాగభైరవ విజయలక్ష్మి, కోఆర్డినేటర్ డాక్టర్ వీ బాలభాస్కరరావు తదితరులు ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీరి వెంట సూపరింటెండెంట్ డాక్టర్ వై కిరణ్‌కుమార్ కూడా పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాదిలోపు నిర్మాణ పనులు పూర్తి చేసి రోగులకు అందుబాట్లోకి తేవాలని నిర్ణయించారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కమిటీ ఇంజనీరింగ్ అధికారులకు సూచించింది. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో జింకానా వితరణతో అత్యంత ఆధునిక సౌకర్యాలతో అద్భుత కట్టడంగా నిర్మిస్తున్న మాతా, శిశు సంరక్షణ కేంద్రం దక్షిణ భారతంలోనే మొదటి ఆస్పత్రిగా నిలుస్తుందన్నారు. జింకానా వైద్యులు అందించే సేవలను మరువలేమని, మాతృ విద్యాసంస్థకు వారు అందిస్తున్న చేయూతను విలువ కట్టలేమని కొనియాడారు.

ప్రజాసేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలి

ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు ఎమ్మెస్కే ప్రసాద్



ఎమ్మెస్కే ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న టీడీపీ నేత ఆరిఫ్ తదితరులు

గుంటూరు, ఫిబ్రవరి 20: ప్రజలకు సేవచేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలని ప్రముఖ క్రికెట్ క్రీడా కారుడు ఎమ్మెస్కే ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన తూర్పు నియోజకవర్గంలోని టీడీపీ నేత ఆరిఫ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్కే మాట్లాడుతూ ప్రజాసేవ, అభివృద్ధి కోసం ఆరిఫ్ సొంత నిధులు వెచ్చించి పనిచేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెస్కేను టీడీపీ, జనసేన నాయకులు ఘనంగా సత్కరించారు.

అరవై గజాల్లో.. నాలుగంతస్తులు

● కళ్ళు మూసుకున్న టౌన్‌ప్లానింగ్

● ప్రతి ఫ్లోర్‌కి ఒక రేటు చొప్పున దండుకున్న అధికారులు



చలమయ్య కాలేజీ సమీపంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం.

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 20: ఉన్నది 60 గజాలే.. అయినా ఏకంగా నాలుగు అంతస్తులు నిర్మించేశారు. గుంటూరు నగరంలో 46వ వార్డు సచివాలయం పరిధిలో చలమయ్య సాధు సుబ్రమణ్యం జూనియర్ కళాశాల ఎదురు గల్లీలో ఈ భవనాన్ని నిర్మించారు. భవన నిర్మాణ యాజమాన్యం అనుమతి పొందింది జీ ప్లస్2కి మాత్రమే... కానీ జీప్లస్ ఫోర్ కట్టేశారు. దీనికి టౌన్‌ప్లానింగ్ అధికారులు సహకారం అందిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ భవనం ఫొటోలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికైనా ఇటువంటి అధికారులపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రజలంతా సామాజిక బాధ్యత కలిగివుండాలి

● డీఎల్ఎస్ఏ కార్యదర్శి టీ లీలావతి



సదస్సులో ప్రసంగిస్తున్న సెక్రెటరీ లీలావతి

గుంటూరు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): పౌరులందరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టీ లీలావతి ఆకాంక్షించారు. క్యాలెండరు యాక్టివిటీస్‌లో భాగంగా మంగళవారం డీఎల్ఎస్ఏలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సెక్రెటరీ లీలావతి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు తమ శాఖాపరమైన ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వీపీ రాంబాబు మాట్లాడుతూ కక్షిదరులందరూ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ముఖ్య ఉద్దేశం పేదలకు, బలహీన వర్గాలకు సమన్యాయం జరగాలని, ప్రభుత్వ ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వ శాఖలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొబెషన్ అధికారి బీఏ సత్యనారాయణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లక్ష్మయ్య, పోలీసు శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ వి.సత్యనారాయణ, కార్మికశాఖ అధికారి సుకన్య, సమీర్, వై పార్వతి ప్యానల్ లాయర్స్, పారా లీగల్ వలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

బోధనా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి : డీఈవో శైలజ

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 20: ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలు మరింతగా పెంపొందించుకోవాలని డీఈవో పి.శైలజ సూచించారు. మంగళవారం రైలుపేటలోని శ్రీ గొలుసు నాంచారమ్మ కొండలరావు మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాన్ని మెరుగుపరిచే అవకాశం ఉంటుంది కాబట్టి అందరూ ఉపాధ్యాయులు కొత్తబోధనా పద్ధతులను నేర్చుకుని తమ నైపుణ్యాన్ని మెరుగు దిద్దుకోవాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. విద్యార్థుల వివరాలను గూగుల్ ఫామ్‌లో జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించవలసిందిగా సూచించారు.

వైసీపీ నిరంకుశ వైఖరికి ఫొటోగ్రాఫర్‌పై దాడి నిదర్శనం

● బీజేపీ గుంటూరు పశ్చిమ కన్వీనర్ జయప్రకాష్ నారాయణ

గుంటూరు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా రాప్తాడులో వైసీపీ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ వల్లూరు జయప్రకాష్ నారాయణ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. జర్నలిస్టులపై దాడులు చేయడం వైసీపీ పాలనలో నిత్యకృత్యంగా మారింది. పత్రికలపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే. పాత్రికేయ వృత్తిని గౌరవించలేని వారికి ప్రజాస్వామ్యంపై నమ్మకం ఏముంటుంది. ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ గూండాలపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.

ఫిల్మ్ అండ్ టెలివిజన్ సంస్థల్లో ప్రవేశానికి



దిక్సూచి DIKSUCHI

పుణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌టీఐఐ), కోల్‌కతాలోని సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(ఎస్ఆర్ఎఫ్‌టీఐ) ఉమ్మడిగా 'జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెట్) 2023-24' నోటిఫికేషన్‌ను విడుదల చేశాయి.

గ్రూప్-ఏ కోర్సులు(పీజీ డిప్లొమా)

- రెండేళ్ల వ్యవధి గల ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, మూడేళ్ల వ్యవధి గల ప్రొడక్షన్ ఫర్ ఫిల్మ్ అండ్ టెలివిజన్, యానిమేషన్ సినిమా కోర్సులను ఎస్ఆర్ఎఫ్‌టీఐ అందిస్తోంది. మూడేళ్ల వ్యవధి గల ఆర్ట్ డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్ డిజైన్, రెండేళ్ల వ్యవధి గల స్క్రీన్ యాక్టింగ్, స్క్రీన్ రైటింగ్ (ఫిల్మ్, టీవీ, వెబ్ సిరీస్) కోర్సులను ఎఫ్‌టీఐఐ అందిస్తోంది.
- మూడేళ్ల వ్యవధి గల యానిమేషన్ అండ్ విజువల్ ఎఫెక్ట్స్ డిజైన్ అనే యూజీ సర్టిఫికెట్ కోర్సు కూడా ఎఫ్‌టీఐఐలో ఉంది.

గ్రూప్-బీ కోర్సులు(పీజీ డిప్లొమా)

- డైరెక్షన్ అండ్ స్క్రీన్ ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ అండ్ డిజైన్ కోర్సులు రెండు ఇన్‌స్టిట్యూట్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో కోర్సు వ్యవధి మూడేళ్లు. వీటితోపాటు గ్రూప్-ఏ విభాగంలోని ఆర్ట్ డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్ డిజైన్, స్క్రీన్ యాక్టింగ్ కోర్సులను మాస్టర్స్ డిగ్రీకి సమానమైనవిగా ఏఐయూ గుర్తించింది.

గ్రూప్-సీ కోర్సులు

- **పీజీ డిప్లొమా:** ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్‌కు సంబంధించి డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్, రైటింగ్ కోర్సులు ఉన్నాయి. ఒక్కోదాని వ్యవధి రెండేళ్లు. వీటిని ఎస్ఆర్ఎఫ్‌టీఐ అందిస్తోంది.
- **పీజీ సర్టిఫికెట్:** డైరెక్షన్, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ అండ్ టెలివిజన్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయి. ఒక్కోదాని వ్యవధి ఏడాది. ఇవి ఎఫ్‌టీఐఐలో అందుబాటులో ఉన్నాయి. వీటికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది.

అర్హత వివరాలు: పీజీ డిప్లొమా(ఆర్ట్ డైరెక్షన్ అండ్ ప్రొడక్షన్ డిజైన్) కోర్సుకు డిగ్రీ(అప్లయిడ్ ఆర్ట్స్/ఆర్కిటెక్చర్/పెయింటింగ్/స్కల్ప్చర్/ఇంటీరియర్ డిజైన్) ఉత్తీర్ణులై ఉండాలి. యూజీ సర్టిఫికెట్(యానిమేషన్ అండ్ విజువల్ ఎఫెక్ట్స్ డిజైన్) కోర్సుకు ఇంటర్/పన్నెండోతరగతి/ కనీసం రెండేళ్ల వ్యవధి గల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. మిగిలిన కోర్సులకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

జెట్ 2023-24 వివరాలు: మొత్తం మార్కులు 100. పరీక్ష సమయం 3 గంటలు. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపర్లో రెండు పార్ట్‌లు ఉంటాయి. మొదటి పార్ట్‌లో 20 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు; రెండో పార్ట్‌లో 20 మల్టిపుల్ సెలెక్ట్ ప్రశ్నలు అడుగుతారు. సమాధానాలను ఓఎంఆర్ పత్రం మీద గుర్తించాలి. రెండో పేపర్ డిస్క్రిప్టివ్ టైప్‌లో ఉంటుంది. దీనికి 60 మార్కులు ప్రత్యేకించారు.

- **దరఖాస్తు ఫీజు:** ఒక కోర్సుకు రూ.2,000 (రిజర్వ్‌డ్ అభ్యర్థులకు రూ.600); రెండు కోర్సులకు రూ.3000(రిజర్వ్‌డ్ అభ్యర్థులకు రూ.900); మూడు కోర్సులకు రూ.4,000(రిజర్వ్‌డ్ అభ్యర్థులకు రూ.1200)
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 17
- **గ్రూప్-ఏ కోర్సులకు ఎగ్జామ్ తేదీ:** ఏప్రిల్ 6
- **గ్రూప్-బీ, గ్రూప్-సీ కోర్సులకు ఎగ్జామ్ తేదీ:** ఏప్రిల్ 7
- **తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **వెబ్‌సైట్:** ftii.ac.in, srfti.ac.in

ఐఐపీలో ప్యాకేజింగ్ డిప్లొమా

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్(ఐఐపీ)- డిప్లొమా ఇన్ ప్యాకేజింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. దీనిని కరస్పాండెన్స్ విధానంలో నిర్వహిస్తారు. దీనికి ఏషియన్ ప్యాకేజింగ్ ఫెడరేషన్ గుర్తింపు ఉంది. ప్రోగ్రామ్ వ్యవధి 18 నెలలు(ఏడాదిన్నర). అడ్మిషన్ తీసుకొన్న వారికి ప్యాకేజింగ్ టెక్నాలజీకి సంబంధించిన కోర్సు మెటీరియల్‌తోపాటు మోడల్ ప్రశ్నల బుక్‌లెట్‌ను ఇస్తారు. హైదరాబాద్, అహ్మదాబాద్, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతాల్లో ప్రాంతీయ కేంద్రాలు ఉన్నాయి.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఇంజనీరింగ్/టెక్నాలజీ/సైన్స్/కామర్స్/ఆర్ట్స్ విభాగాల్లో డిగ్రీ ఉత్తీర్ణులు; గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంజనీరింగ్/టెక్నాలజీ విభాగాల్లో డిప్లొమా పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు ప్రొడక్షన్, పర్చేజ్, మార్కెటింగ్, క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో కనీసం ఏడాది ఇండస్ట్రియల్ అనుభవం ఉండాలి. వయోపరిమితి నిబంధనలు లేవు.

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.77,000
- **దరఖాస్తు ఫీజు:** రూ.250
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 29
- **వెబ్‌సైట్:** www.iip-in.com

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/9pbkJMrలో చదవండి.

ఐఐఎఫ్‌టీలో సర్టిఫికెట్ ప్రోగ్రామ్

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ)- ఆన్‌లైన్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ లాజిస్టిక్స్ అండ్ కస్టమ్స్ రెగ్యులేషన్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండు నెలలు. ఇందులో 18 మాడ్యూల్స్ ఉంటాయి.

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.35,400
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 6
- **వెబ్‌సైట్:** iift.ac.in

ఐఐఐటీ అలహాబాద్‌లో ఎంబీఏ

అలహాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐఐఐటీ)- ఎంబీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. సంస్థ నిర్వహించే మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్(ఐమ్యాట్) లేదా జాతీయ పరీక్ష స్కోర్ ఆధారంగా స్క్రీనింగ్ చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు .

- **ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1200; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600
- **అడ్మిషన్ టెస్ట్ సెంటర్:** ఐఐఐటీ అలహాబాద్ క్యాంపస్
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 10
- **వెబ్‌సైట్:** www.iiita.ac.in

సైన్యానికి సెల్యూట్ చేసేలా ఉంటుంది



'కొత్త కథ చూపించాలనే ప్యాషన్‌తో 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నాం. ఈ సినిమా చూశాక ప్రేక్షకులు గర్వంగా, గుండెల నిండా దేశభక్తితో మన సైనికులకు సెల్యూట్ చేస్తారు' అని హీరో వరుణ్‌తేజ్ అన్నారు. ఆయన హీరోగా శక్తి ప్రతాప్‌సింగ్ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్ కథానాయిక. మార్చి 1న ఈ చిత్రం విడుదలవుతోంది. మంగళవారం ఈ చిత్రం తెలుగు, హిందీ ట్రైలర్స్‌ను రామ్‌చరణ్, సల్మాన్‌ఖాన్ ఆన్‌లైన్ ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వరుణ్‌తేజ్ మాట్లాడుతూ 'తెలుగులో ఇదే తొలి ఏరియల్ వార్ డ్రామా. ప్రేక్షకులను ఆద్యంతం ఉత్కంఠకు గురి చేసేలా, అబ్బురపరిచే సన్నివేశాలు ఇందులో చాలా ఉన్నాయి. కచ్చితంగా ఈ సినిమా మిమ్మల్ని అలరిస్తుంది' అన్నారు. మానుషి చిల్లర్ మాట్లాడుతూ 'ఆపరేషన్ వాలెంటైన్ నాకు చాలా స్పెషల్ మూవీ. షూటింగ్‌లో వరుణ్‌తేజ్ సహకారం మరువలేనిది. నా డ్రీమ్ రోల్‌ను చేశాను' అని తెలిపారు. సమష్టి కృషికి రూపం ఈ సినిమా, యాక్షన్ డ్రామా, ఫన్ ఎమోషన్స్ లాంటి అన్ని ఎలిమెంట్స్ ఈ చిత్రంలో ఉన్నాయి అని దర్శకుడు చెప్పారు. ఈ సినిమాలో కీలకమైన పాత్ర చేశాను, విజువల్స్ ఎక్స్‌ట్రార్డీనరీగా ఉంటాయి అని నవదీప్ తెలిపారు.

వివి ఆనంద్‌తో అనిల్ సుంకర మరో చిత్రం



'ఊరు పేరు భైరవకోన' చిత్రంతో తాజాగా విజయం పొందిన దర్శకుడు విఐ ఆనంద్‌తో ఆ చిత్ర సమర్పకుడు, నిర్మాత అనిల్ సుంకర మరో సినిమా నిర్మించనున్నారు. ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ కొత్త చిత్రాన్ని అనౌన్స్ చేశారు అనిల్ సుంకర. 'విఐ ఆనంద్ సూపర్ నేచురల్ అడ్వెంచర్స్ చేయడంలో దిట్ట. కొత్త సినిమా కూడా కథ, సెటప్ పరంగా యూనిక్‌గా ఉంబోతోంది. ఇందులో హీరో, మిగిలిన వివరాలు త్వరలో ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి మాటలు: అబ్బూరి రవి, సహ నిర్మాతలు: రాజేశ్ దండా, అజయ్ సుంకర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిశోర్ గరికపాటి, నిర్మాతలు: అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర.

కమెడియన్ కాదు కామిక్ యాక్టర్



హీరో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రుతో కలసి నిర్మించిన చిత్రం 'సుందరం మాస్టర్'. హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు. కల్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 23న విడుదలవుతోంది. చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "సుందరం మాస్టర్ ట్రైలర్ చాలా బావుంది. హర్షను కమెడియన్ అనడం నాకు నచ్చదు. ఆయనో కామిక్ యాక్టర్. ఆయన కామెడీ టైమింగ్ అద్భుతం. కొత్తవాళ్లను ప్రోత్సహిస్తున్న రవితేజకు అభినందనలు' అన్నారు. హర్ష మాట్లాడుతూ 'మా సినిమాకు చిరంజీవి గారు ఇచ్చిన మద్దతు మర్చిపోలేను. పదేళ్ల క్రితం ప్రేక్షకుల మధ్యలో ఉన్న నేను ఇప్పుడు ఇలా వేదికపై ఉన్నాను. మనం గట్టిగా అనుకుంటే ఏదైనా సాధించగలం' అన్నారు. ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అవుతుందో తెలియదు కానీ మా అందరికీ గౌరవాన్ని తీసుకొస్తుంది అని దర్శకుడు చెప్పారు. హర్ష వల్లే మేం ఈ రోజు ఇక్కడ నిలబడగలిగాం, ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది అని సుధీర్ కుమార్ తెలిపారు.

గుర్తింపు కోసం ఎంతటి నీచానికైనా దిగజారుతారా?



త్రిష అసహనం

తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అన్నాడీఎంకే బహిష్కృత నేత ఏవీ రాజుపై హీరోయిన్ త్రిష మండిపడ్డారు. "గుర్తింపు కోసం ఎంతటి నీచానికైనా దిగజారిపోయే జీవితాలు కొందరివి... ఇలాంటి నీచమైన మనుషులను చూస్తుంటే చాలా అసహ్యంగా ఉంది. దీనిపై త్వరలోనే న్యాయపరంగా కఠిన చర్యలు కోరతాను" అంటూ ఆమె మంగళవారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఇటీవల ఏవీ రాజు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఓ ఎమ్మెల్యే హీరోయిన్ త్రిషకు డబ్బులిచ్చి కూవత్తూరు పంచాయతీ లోని ఓ రిసార్ట్‌కు తీసుకొచ్చారని, ఈ విషయం నటుడు, మాజీ ఎమ్మెల్యే కరుణాస్‌కు తెలుసని అన్నారు. ఈ వ్యాఖ్యలు కోలీవుడ్‌లో దుమారం రేపుతున్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా త్రిషపై అసభ్యంగా మాట్లాడిన ఏవీ రాజును అరెస్టు చేయాలని నటుడు, దర్శకుడు చేరన్ డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా బహిరంగంగా సినీ పరిశ్రమలోని సభ్యులు కించపరిచేలా మాట్లాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫెఫ్సీ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి, ప్రధాన కార్యదర్శి బీఎస్ స్వామినాథన్ సంయుక్తంగా విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. -చెన్నై (ఆంధ్రజ్యోతి)

సవాల్‌గా స్వీకరించా



పలు తెలుగు చిత్రాల్లో బాల నటుడిగా అలరించిన దీపక్ సరోజ్ ఇప్పుడు 'సిద్ధార్థ్‌రాయ్' చిత్రంతో హీరోగా వెండితెర ఎంట్రీ ఇవ్వబోతున్నారు. యశస్వీ దర్శకత్వంలో ప్రదీప్ పూడి, జయ అడపాక, సుధాకర్ బోయిన నిర్మించారు. ఈ నెల 23న ఈ చిత్రం విడుదలవుతోన్న సందర్భంగా దీపక్ సరోజ్ మీడియాతో ముచ్చటించారు.

- బాల నటుడిగా 'మిణుగురులు' చిత్రంతో నంది పురస్కారం అందుకున్నాను. చదువు పూర్తి అయ్యాక యశస్వీ నన్ను కలసి 'సిద్ధార్థ్ రాయ్' కథ చెప్పారు. కథా నేపథ్యం విని షాక్ అయ్యాను. అసలు ఇలాంటి పాత్ర నేను చేయగలనా అనుకున్నాను. కానీ మా డైరెక్టర్‌ను నమ్మి ముందుకెళ్లాం.
- నాది రొటీన్ హీరోయిజం ఉన్న పాత్ర కాదు. తను చాలా లాజికల్‌గా ఆలోచిస్తాడు. పెద్దగా దేనికీ స్పందించడు. కానీ కొన్ని సందర్భాల్లో చాలా ఎమోషనల్ అవుతాడు. సవాల్‌గా స్వీకరించి ఈ పాత్ర చేశాను.
- 'అర్జున్‌రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో మా సినిమాకు పోలికలు లేవు. రెండు భిన్నమైన కథలు. గౌతమ బుద్ధుని తాత్వికత ప్రతిఫలించేలా ఉంటుంది కాబట్టి 'సిద్ధార్థ్‌రాయ్' అనే టైటిల్ పెట్టాం. హీరోగా మరో రెండు సినిమాలు చేస్తున్నాను.

మెప్పించే ముఖ్య గమనిక



విరాన్ ముత్తంశెట్టి, లావణ్య జంటగా నటించిన చిత్రం 'ముఖ్య గమనిక'. వేణు మురళీధర్ వి. దర్శకత్వంలో రాజశేఖర్, సాయికృష్ణ నిర్మించారు. ఈ నెల 23న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన హీరో విష్వక్‌సేన్ మాట్లాడుతూ 'కుటుంబ నేపథ్యాన్ని పక్కనపెట్టి తన కష్టంతో పైకి రావాలనుకుంటున్నాడు విరాన్. ఈ సినిమాతో ఆయన సక్సెస్ కొట్టాలి' అని ఆకాంక్షించారు. విరాన్ మాట్లాడుతూ 'ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. అల్లు అర్జున్ నాకు అందించిన సహకారం మరువలేనిది' అన్నారు. వేణు మురళీధర్ మాట్లాడుతూ 'విరాన్, లావణ్య జంట ఈ సినిమాకు ప్రత్యేకాకర్షణ. కిరణ్ సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది' అని చెప్పారు.

ఉత్కంఠ పెంచి వినోదం పంచేలా



అర్జున్ కల్యాణ్, కుషిత్ కల్లపు హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'బాబు నంబర్ వన్ బుల్‌షిట్ గై'. లక్ష్మణవర్మ దర్శకత్వంలో దండు దిలీప్ కుమార్ రెడ్డి నిర్మించారు. మార్చి 8న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా అర్జున్ కల్యాణ్ మాట్లాడుతూ 'హీరోగా నన్ను మరో మెట్టు ఎక్కించే చిత్రమిది. థ్రిల్లర్, డ్రామా ఉన్న కథతో మూడు భాషల్లో తెరకెక్కించాం' అని తెలిపారు. 'దిలీప్‌గారు రాజీ పడకుండా సినిమాను నిర్మించారు. ఉత్కంఠ కలిగించడంతో పాటు వినోదం పంచేలా ఉంటుంది. నటీనటులు, టీమ్ అంతా చాలా కష్టపడి ఒక మంచి సినిమాను రూపొందించాం. మా సినిమాను ఆదరించాలి' అని దర్శకుడు ప్రేక్షకులను కోరారు. కుటుంబంతో కలసి చూసేలా ఈ సినిమా ఉంటుందని కుషిత చెప్పారు. దర్శకుడు సాయిరాజేశ్, నిర్మాత ఎస్కేఎన్, వికేక్ కూచిబొట్ల ముఖ్య అతిథులుగా పాల్గొని సినిమా ఘనవిజయం అందుకోవాలని ఆకాంక్షించారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/kamTld7 లో చదవండి.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

టీడీపీతోనే నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు

● ప్రత్యేక సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి రూరల్, ఫిబ్రవరి 20: నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చి వారి అభ్యున్నతికి కృషిచేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని రానున్న ఎన్నికల్లో తిరిగి ఆ పార్టీని గెలిపించుకుని మన ప్రాంత అభివృద్ధితోపాటు రాష్ట్రాన్ని కూడా తీర్చిదిద్దుకుందామని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ సంఘం పెద్దలతో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులకు సమాజంలో తగిన గౌరవం ఇస్తూ వారి అభ్యున్నతికి అనునిత్యం పాటుబడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి అనేక పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు వారికి అన్ని విధాలుగా అండగా నిలిచారని గుర్తు చేశారు. వైసీపీ అధికారం చేపట్టిన తరువాత వ్యవస్థలన్నీ తారుమారయ్యాయని నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతి సైతం ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నాయీ బ్రాహ్మణులకు అన్నివిధాలుగా ప్రోత్సాహకాలు అందించి సమాజంలో ముందంజలో ఉండేలా పాలన సాగించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కూటమిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఆలపాటి రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు. కె.సుబ్రహ్మణ్యం, సూర్య, గండికోట రాజారమేష్, ఐనంపూడి శివలింగప్రసాద్, మద్దిరాల గంగాధర్, కోటేశ్వరరావు, వాసు, పలువురు సంఘ పెద్దలు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు దాతల సహకారం అభినందనీయం

● టీడీపీ నాయకుడు, సర్పంచ్ రాకేష్



ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

తెనాలి, మారీసుపేట ఫిబ్రవరి 20: పట్టణంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పేదప్రజల కోసం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు దాతల సహకారం అభినందనీయమని టీడీపీ నాయకులు, గుడివాడ గ్రామ సర్పంచ్ యడ్లపాటి రాకేష్ అన్నారు. స్థానిక మార్కెట్ సెంటరులోని అన్న క్యాంటీన్‌లో, శివాజీ చౌక్‌లోని అన్న క్యాంటీన్‌లలో మంగళవారం యడ్లపాటి స్మయన్ పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు యడ్లపాటి మహేష్, శాంతిశ్రీ, కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కావూరి చంద్రశేఖర్, గోగినేని సునీల్, గొట్టిముక్కల చందు, బోటే మహేష్, సోమవరపు సాంబశివరావు, క్రొత్తపల్లి రమేష్, వెనిగళ్ళ శివప్రసాద్, గోగినేని రమేష్, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడి వెంకట్, అక్కిశెట్టి వెంకటేశ్వరావు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడికి ఖండన

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 20: ముఖ్యమంత్రి జగన్ రాప్తాడు పర్యటనలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని పలువురు ఖండించారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేమా అనే అనుమానం కలుగుతుందని, పొట్టకూటి కోసం ఉద్యోగం చేసుకునే జర్నలిస్టులపై దాడిచేయడం శోచనీయమన్నారు. దోషులపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోతే ఇది ప్రభుత్వ దాడిగానే భావించాల్సి ఉంటుందన్నారు. హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో అతిముఖ్యమైన పత్రిక వ్యవస్థపై దాడులు చేయడం ప్రభుత్వ నైజానికి నిదర్శనమన్నారు. ఇలాంటిదాడులు రానున్న ఎన్నికలకు ట్రైల్‌గా భావించి ప్రజాస్వామ్యవాదులు, మేధావులు స్పందించాలన్నారు. ముఖ్యమంత్రి సభలకు అధికార దుర్వినియోగం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం తిలోదకాలు పలుకుతుందన్నారు. కోర్టులు, ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ అధికారులు

ఈ క్రాప్ నమోదు చేయించుకోండి: వ్యవసాయాధికారి

తెనాలి రూరల్, ఫిబ్రవరి 20: సాగుచేస్తున్న పంటలకు సంబంధించి అన్నదాతలు దగ్గరలోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు చెప్పారు. మండలంలోని నేలపాడు, బుర్రిపాలెం గ్రామాల్లో మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధిపొందే రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి లబ్ధిదారులుగా ఉండి బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ కాని రైతులు ఆయా బ్యాంక్ శాఖల అధికారులను సంప్రదించి వాటిని అనుసంధానం చేయించుకోవాలన్నారు. ఏవో ప్రేమసాగర్, ఏఈవో గడ్డం మోహన్, వీఏఎ హరదీష్ వర్మ, పి. దీప్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ వలంటీర్ల నియామకం

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 20: పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ వలంటీర్లుగా ఐదుగురిని మంగళవారం నియమించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పార్థసారథి తమ కార్యదర్శి లీలావతి వర్చువల్‌గా ఈ ఎంపికలను పూర్తి చేశారు. పొన్నూరుకు చెందిన మొహ్మద్ జిలానీ, షేక్ ముజీర్, రమేష్, ఎస్ రాజు, తాజ్‌మొహ్మద్ బేగ్‌లను వలంటీర్లుగా ఎంపిక చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

మంచిచేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించమనండి

● ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి రూరల్, ఫిబ్రవరి 20: గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ప్రజలకు ఇంతపెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందించి మంచిచేసింది లేదని తిరిగి వైసీపీ ప్రభుత్వాని ఆశీర్వదించాలని వార్డులోని ప్రతి ఒక్కరికి తెలిపి ఎన్నికలకు సిద్ధం కావాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పట్టణంలోని 12, 24వ వార్డులకౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే శివకుమార్ మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలను వారితో చర్చించారు. అనంతరం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వార్డుల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, బూత్‌లెవల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు అవార్డులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 20: పట్టణంలోని 21 నుంచి 40వార్డుల సచివాలయ పరిధిలోని వలంటీర్లకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం పట్టణంలోని కొత్తపేట శ్రీరామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు వలంటీర్లకు అవార్డులు అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదానసీమ, వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్య అందరికీ అవసరమని భావించిన అంబేడ్కర్

● రామన్ మెగసెసే అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్
● ఏఎన్‌యూలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బెజవాడ విల్సన్, వీసీ

పెదకాకాని, ఫిబ్రవరి 20: విద్య అందరికీ అవసరమని, విద్యతోనే చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ భావించారని రామన్ మెగసేసే అవార్డు గ్రహీత, సఫాయి కర్మచారి సంఘటన్ కన్వీనర్ బెజవాడ విల్సన్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ ఆధ్వర్యంలో 'భారత దేశ ఆర్థిక అభివృద్ధి - దేశ నిర్మాణం - అంబేడ్కర్ ఆలోచన విధానం' అనే అంశంపై రెండు రోజులపాటు జరగనున్న జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. సదస్సుకు అంబేడ్కర్ చైర్ విభాగాధిపతి ఆచార్య వై.అశోక్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బెజవాడ విల్సన్ మాట్లాడుతూ పాలకులు వారికి అనుకూలమైన నిర్ణయాలతో పాలన చేస్తూ సమాజంలో అధికశాతం ఉన్న ప్రజలను అణగదొక్కేందుకు విలువల పతనం చేస్తున్నారన్నారు. అయితే ఒకసారి దేశ నిర్మాణం జరిగిందని మరోకసారి పునఃనిర్మాణం జరగాలంటే యువత ముందుకు రావన్నారు. అంబేడ్కర్ కలలుగన్న రాజ్యాన్ని నిర్మించుకుంటున్నామో లేదో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. అంబేడ్కర్ అశుద్ధ వృత్తులను వీడి కలం పట్టండని సూచించారని అన్నారు. ఓటుహక్కు అనే సార్వజనీన నిర్ణయంతో రాజకీయ అధికారం అందిపుచ్చుకుని ఫ్యూడల్ వ్యవస్థను తరిమికొట్టాలన్నారు. శవం మాదిరిగా జీవించడం కంటే సమాజంలో గుర్తింపు పొందే వారిగా నిలబడటం ముఖ్యమన్నారు. భూమిని జాతీయం చేస్తే అందరికి సమాన ప్రాధాన్యం ఉంటుందన్నారు. సదస్సులో వీసీ ఆచార్య పి.రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య బీ. కరుణ, దూరవిద్య కేంద్రం డైరెక్టర్, అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు, సీడీసీ డీన్ ఆచార్య కే.మధుబాబు, హైదరాబాదు నుంచి వచ్చిన ఆచార్య జీవీ రత్నాకర్, సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, అంబేడ్కర్ అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్‌లు మాట్లాడారు. పరిశోధకులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుదేశం, జనసేనల గెలుపే రాష్ట్ర భవిష్యత్తుకు మలుపు

● మాజీ మంత్రి ఆలపాటి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, ఫిబ్రవరి 20: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేనల ఉమ్మడి అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు మలుపు కాగలదని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు. మంగళవారం పట్టణంలోని 38వ వార్డులో పార్టీ శ్రేణులతో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, చదువుకున్న యువత నిరుద్యోగులుగా మారి ఉపాధికోసం పొరుగు రాష్ట్రాలకు వలసపోయే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు కొత్తవి రాకపోగా ఉన్నవి కూడా తరలివెళ్లిపోయేలా దుర్మార్గపు పాలన చేసిన ఘనత జగన్‌రెడ్డిదన్నారు. ఇదే పాలన కొనసాగితే రాష్ట్రం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజల భవిష్యత్తును కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గాడితప్పిన రాష్ట్రంలో తిరిగి అభివృద్ధి, సంక్షేమంతో దారిలో పెట్టగల సమర్థత కలిగిన నాయకుడు చంద్రబాబును సీఎంగా గెలిపించుకోవాలన్నారు. అందుకు పార్టీ శ్రేణులందరూ సైనికుల్లా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని భవిష్యత్తుకు గ్యారెంటీ కల్పిస్తూ విడుదలచేసిన మినీ మేనిఫెస్టోను ఇంటింటి ప్రచారం నిర్వహించి బాబు ష్యూరిటీ బాండ్లను పంపిణీచేసి పార్టీపై ప్రజల్లో మరింత చైతన్యం పెంచాలన్నారు. పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి కీర్తి

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

● ఎంఎల్‌హెచ్‌పీ కీర్తి

తెనాలి రూరల్, ఫిబ్రవరి 20: మంచి ఆహారపు అలవాట్లే ఆరోగ్యకరమైన జీవితానికి ప్రధానమని అంగలకుదురు ఎంఎల్‌హెచ్‌పీ కీర్తి చెప్పారు. మంగళవారం అంగలకుదురు-1 హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో ఆ ప్రాంతవాసులకు వైద్యసేవలతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. నివాస ప్రాంతాల్లో రోజుల తరబడి పారుదల కాని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. తినే ఆహారంలో తాజా కూరగాయలు, ఆకుకూరలు ఉండేలా చూడాలన్నారు. తాగేనీరు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం అన్నివిధాలా మంచిదన్నారు. అదేవిధంగా 7 గంటలు తక్కువ కాకుండా నిద్రించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతలు, ఆరోగ్యకరమైన ఆహారం వంటివి ప్రతి ఒక్కరూ పాటిస్తే దాదాపుగా అనారోగ్యమనే మాటే దరిచేరదని గ్రామస్తుందరూ కూడా తప్పకుండా తాము చేసే సూచనలను పాటించాలని కోరారు. అనంతరం 104 ద్వారా వైద్యపరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఎఎన్ఎమ్ ఝాన్సీ, హెల్త్ అసిస్టెంట్ విజయరాజు, ఆషావర్కర్లు సుగుణ, భవాని, రెబెకా, రమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పొలిటికల్ సమావేశంలో మండలంలోని పరిస్థితిని వివరిస్తున్న కేసన కోటేశ్వరరావు

ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా చూడాలి

● పొలిటికల్ పార్టీల సమావేశంలో కోటేశ్వరరావు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 20: రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లకు తావులేకుండా ఓటర్ల జాబితాను పారదర్శకంగా ఉండేలా చూడాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డిని టీడీపీ మండల ప్రెసిడెంట్ కేసన కోటేశ్వరరావు కోరారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన కోటేశ్వరరావు మండలంలోని ఓటర్ల జాబితాలోని పలు అభ్యంతరాలను తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అందులో 0 డోర్ నెంబర్ల పేరుతో ఉన్న ఓటర్లు, అడ్రస్ మార్పు జరిగినా ఓటర్లుగా నమోదైన తీరును, మృతులుగా ఉన్న వారి ఓట్లు తొలగించకపోవడం వంటి పలు అంశాలను తహసీల్దార్‌కు వివరించారు. అనంతరం ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా చూడాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందించారు. పలువురు పొలిటికల్ పార్టీ నాయకులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని యువతి అదృశ్యం



షేక్ రంజాన్‌బీ

పెదకాకాని, ఫిబ్రవరి 20: మతిస్థిమితం లేని యువతి అదృశ్యమైనట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మంగళవారం పెదకాకాని పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పెదకాకాని సుందరయ్య కాలనీకి చెందిన షేక్ మస్తాన్ భార్య షేక్ నన్నీబీకి మూడో సంతానమైన రంజాన్‌బీ మతిస్థిమితం లేకుండా ఇంటి వద్దనే ఉంటూ చిన్న పిల్లలతో ఆడుకుంటూ ఉంటుంది. సోమవారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎలక్ట్రీషియన్, ఎంఎస్ ఆఫీస్ కోర్సులకు శిక్షణ

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 20: స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, ఎంఎస్ ఆఫీస్ కోర్సులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ బి.శివ సత్యసాయి వరప్రసాద్ మంగళారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పది ఆపై అర్హతలు ఉన్న విద్యార్థులు కోర్సుల్లో చేరవచ్చునని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆర్‌పీ మణిదీప్(8074607278), షేక్ మస్తాన్‌వలి (9704668909)లో సంప్రదించాలని సూచించారు.

అధికారం కోసం జాతిని కూడా కించపరిచే వ్యక్తి జూపూడి

● టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 20: అధికారం ఎవ్వరి చేతుల్లో ఉంటే వారి మన్ననలు పొందేందుకు పుట్టిన జాతిని కూడా కించపరిచే దుర్మార్గపు మనస్తత్వం కలిగిన వ్యక్తి జూపూడి ప్రభాకర్ అని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కంచర్ల ఏడుకొండలు విమర్శించారు. మంగళవారం పట్టణంలోని కొత్తపేట టీడీపీ కార్యాలయంలో పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వేమూరి మైనర్‌బాబుతో కలిసి జూపూడి ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల ఏడుకొండలు మాట్లాడుతూ దళిత జాతికి గౌరవం తెచ్చిన మహోన్నతుడు ఆరాధ్యుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అవాకులు చవాకులు పేలుతున్న జూపూడి ప్రభాకర్‌ను దళితజాతి క్షమించదన్నారు. వైసీపీ ప్రభుత్వం దళితులపై చేస్తున్న దాడులను ఒక్కనాడైనా ఖండించకుండా జాతికి తండ్రి అంబేద్కర్‌పై నోటికివచ్చినట్లు మాట్లాడటం జగన్‌రెడ్డి మెప్పుకోసమేనని ఆరోపించారు. తక్షణమే ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని జాతికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.




విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ స్పీకర్ మనోహర్

క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థానం చేరుకోవాలి

● మాజీ స్పీకర్ మనోహర్

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 20: విద్యార్థినులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థానం అందుకోవాలని మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. జేఎంజే మహిళా కళాశాలలో మంగళవారం కళాశాల 61వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే నైపుణ్యాలు అవసరమన్నారు. సబ్జెక్టులలో రాణించడమే కాకుండా బృంద నైపుణ్యం, ఆంగ్ల భాష ప్రావీణ్యం ఎంతగానో అవసరమన్నారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా వారు మెచ్చేలా జీవితంలో ఉన్నత స్థానానికి చేరితే అంతకన్నా సంతోషించేవారు ఉండరన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ థెరీసమ్మ, ప్రిన్సిపాల్ షైనీ, నవ్య పాల్గొన్నారు.

అరెమండలో జనంలోకి జనసేన



అరెమండలో పర్యటిస్తున్న జనసేన నాయకులు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 20: మండల పరిధిలోని అరెమండ గ్రామంలో మంగళవారం జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన నియోజికవర్గ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు ఆధ్వర్యంలో జనసేన నాయకులు గ్రామంలో పర్యటించి వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, యన్నం నాయుడు తదదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

22న చలో విజయవాడను జయప్రదం చేయాలి

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 20: పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పిలుపు మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు విజయవాడ తరలిరావాలని నియోజకవర్గ పార్టీ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు కోరారు. సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం మారీసుపేట కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పరిపాలన అరాచకంగా మారిందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండిగట్టే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు పొన్నూరు శశి, బుల్లియ్య, రామకృష్ణ, పూర్ణచంద్రరావు, అయ్యప్ప, శంకరరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గోలో 27న బహిరంగవేలం

గుంటూరు, ఫిబ్రవరి 20: ఎన్‌టీఆర్ ఆర్టీసీ బస్టాండ్‌లోని కార్గో పార్శిల్ కార్యాలయంలో గుర్తించని, వదిలేసిన వస్తువులకు ఈనెల 27న సాయంత్రం 4 గంటలకు బహిరంగవేలం నిర్వహించనున్నట్లు డీపీటీవో ఎం రవికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక వ్యాపారులు బహిరంగ వేలంనకు హాజరుకావాలని కోరారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు, ఫిబ్రవరి 20: కాకాని రోడ్డులోని మణిపురం ఫ్లైఓవర్ కింద రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుమారు 50 సంవత్సరాలు వయసు కలిగిన ఓ వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గుంటూరు రైల్వే పోలీసులు గుర్తించారు.

ప్రధాన తాగునీటి పైపులకు లీకులు



విజయవాడ రోడ్డు వెంట లీకు అవుతున్న పైపు లైను

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 20: కృష్ణా జలాలు తెనాలికి తీసుకు వస్తున్న ప్రధాన పైపులైనుకు లీకు ఏర్పడి తాగునీరు వృథాగా పోతోంది. సోమవారం విజయవాడ ప్రధాన రహదారి వెంట వ్యర్థాలను జేసీబీని సరి చేసే క్రమంలో పైపు లైను దెబ్బతిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో తాగునీరు భారీగా లీకైపోతుంది. మంగళవారం మున్సిపల్ కమిషనర్ శేషన్న, అధికారుల బృందం అక్కడకు వెళ్లి పరిశీలించారు. విజయవాడ కృష్ణానదిలో ఉన్న రెగ్యులేటర్ వద్ద నీటి సరఫరాను నిలిపి వేశారు. బుధవారం మరమ్మతులు జరిపి నీటి సమస్య లేకుండా చేస్తామని కమిషనర్ తెలిపారు.



బహురూపి నాటికలో సన్నివేశం

ఆలోచింపజేస్తున్న నాటికలు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 20: తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రదర్శిస్తున్న నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేస్తున్నాయి. వైఎస్సార్ నాటక కళా పరిషత్ తృతీయ ఆహ్వాన నాటిక పోటీలలో భాగంగా మంగళవారం రెండు నాటికలు ప్రదర్శించారు. బహురూపి, క్షేత్రం, అజరామరం నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు ఇతివృత్తంగా కళాకారులు నటించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. కళాపరిషత్ ప్రతినిధులు ఆరాధ్యుల కన్నా, అయినాల మల్లేశ్వరరావు, గోపరాజు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



దావులూరులో సజ్జ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

రైతులు చిరుధాన్యాల పంటలపై ఆసక్తి చూపాలి

● ఐసీఏఆర్, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సత్యవతి

కొల్లిపర, ఫిబ్రవరి 20: చిరు ధాన్యాల పంటలకు రాను, రాను మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుందని రైతులు ఆ పంటల పై ఆసక్తి చూపాలని ఐసీఏఆర్, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సత్యవతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరులో గొట్టిముక్కల శ్రీధర్ అనే రైతు సాగుచేసిన సజ్జ పంటను శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఐసీఏఆర్, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన శాస్త్రవేత్తలు రైతులకు చిరు ధాన్యాల పంటల సాగు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ పంట మార్పిడి వలన దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రధాన శాస్త్రవేత్త పి.సుబ్బారాయుడు మాట్లాడుతూ పసుపు పంట తర్వాత వేసవి కాలంలో సజ్జ పంట సాగుకి అనుకూలంగా ఉంటుందన్నారు. సేంద్రియ పద్ధతులు ద్వారా పంటలు పండిస్తే మార్కెట్‌లో మంచి ధర రావటానికి అవకాశం ఉందని తెలియజేశారు. సదస్సులో ఆత్మాపీడీ పి. రామాంజనేయులు, ఏడీఏ ఎన్. ఉషారాణి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం రాజకుమారి, మండల వ్యవసాయాధికారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు: 70 మద్యం బాటిళ్లు స్వాధీనం



మద్యం విక్రేతను చూపిస్తున్న సెబ్ అధికారులు

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 20: నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ సుకన్య తెలిపారు. మండల పరిధిలోని మన్నవ గ్రామంలో తనిఖీలు నిర్వహించగా అన్నవరపు ముద్దుకృష్ణ అనే వ్యక్తిని అరెస్టుచేసి అతని వద్ద నుంచి 70 మద్యం బాటిలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. సోదాలలో గుంటూరు, పొన్నూరు సెబ్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పంచముఖ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు



స్వామి వారిని పెండ్లి కుమారుని చేసి పూజలు చేస్తున్న అర్చక సిబ్బంది

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 20: షరాఫ్ బజారులోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్వామివారిని పెండ్లి కుమారుని చేసి పూజలు నిర్వహించారు. విష్వక్సేన పూజ, అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలను ఆగమ పండితులు రఘురామ్, నాగమారుతి, శ్రీనివాసమూర్తి ఆగమోక్తంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. సంకీర్తన బృందం సభ్యులు సహస్రనామ పారాయణ చేశారు. ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి, కిరణ్‌కుమార్, నిఖిల్, ఎస్‌బీ శివ, బాలకృష్ణ, వీరభద్రరావు పాల్గొన్నారు.

బిల్లు వెనక్కి తీసుకోవాలి: సినీ దర్శకుడు దిలీప్‌రాజా

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం సినిమాటోగ్రఫీ చట్టం ముసాయిదా బిల్లు వెనక్కి తీసుకోవాలని సినీ దర్శకుడు దిలీప్ రాజా కోరారు. మా ఏపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ, 1952 చట్టానికి సవరణ తేవడం భావ ప్రకటన స్వేచ్ఛకు విరుద్ధమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే దృశ్యాలకు సెన్సార్ పెట్టకుండా ఉండటం వలన సమాజం ఎటు పోతుందో అర్థం కావడం లేదన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోతుంటే వాటిపై దృష్టి సారించకుండా ప్రభుత్వం సినిమా రంగం నిర్వీర్యం చేసేలా చర్యలు ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ మాలోని అన్ని విభాగాలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయన్నారు. వెంటనే బిల్లును పునః పరిశీలించాలని కోరారు.